తెలుగు దినపత్రిక

# సిరి

People's Voice

వార్త పత్రిక

RNI TG TEL/ 26/A0381

24-03-2026

మంగళవారం హైదరాబాద్

సంపుటి: (volume): 1

సంచిక: (ISSUE): 57

PUBLISHED FROM HYDERABAD

పేజీలు-8 వెల:రూ.4 /–




## బైకర్ ట్రైలర్‌కు ప్రభాస్ ప్రశంసలు



## మాది ఉద్యోగుల సంక్షేమ ప్రభుత్వమే

- మీలా కాక ఫస్ట్‌కే జీతాలిస్తున్నాం
- బకాయిల క్లియరెన్స్‌ను రూ.వెయ్యి కోట్లకు పెంచే యోచన
- బీఆర్ఎస్ ప్రశ్నలకు డిప్యూటీ సీఎం భట్టి సమాధానాలు

**హైదరాబాద్, సిరి న్యూస్ మార్చి 23:**
ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 15వ తేదీ తర్వాతే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లించేవారు.. కానీ తమ ప్రజా ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి మొదటి

మిగతా 2వ పేజీలో..

## ఉద్యోగులకు ప్రమాద బీమా చరిత్రాత్మకం

2

## భవిష్యత్ అభివృద్ధికి రోడ్ మ్యాప్



- తెలంగాణ రైజింగ్2047తో ముందుకెళ్తున్నాం
- ఎన్నో సంస్కరణలు చేపడుతున్నాం
- గుడ్ గవర్నెన్స్ కాదు.. స్మార్టు గవర్నెన్స్ కావాలి
- మూసీ విషయంలో రాజకీయం చేయొద్దు
- ఎవరినీ నిరాశ్రయులను చేయం
- శాసనమండలిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, సిరి న్యూస్ మార్చి 23:**
దేశంలో ఎన్నో నగరాలున్నా పొలిటికల్ రాజధానిగా ఢిల్లీ, ఫైనాన్షియల్ కేపిటల్‌గా ముంబై, బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ నగరాల గురించి మాత్రమే చర్చించుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. శాసనమండలిలో సోమవారం ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో కాలుష్యం కారణంగా పాఠశాలలలకు, కార్యాలయాలకు సెలవులు ఇస్తున్నారు.. ముంబైలో వర్షాలతో వరదలు వచ్చే పరిస్థితి.. అక్కడ నివసించలేని పరిస్థితి కూడాను, బెంగళూరులో విపరీతమైన ట్రాఫిక్, చెన్నైలో వరదలతో ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. హైదరాబాద్ రాక్స్ అండ్ లేక్స్ సిటీ.. అది ఓల్డ్ సైట్ అని మనం చెప్పుకుంటున్నా ఒరిజినల్ సిటీ.. చార్మినార్, గుల్జార్ హౌస్, మనం ఉన్న శాసన మండలి ఎన్నో చారిత్రక కట్టడాలు నగరంలో ఉన్నాయని చెప్పారు. ఇలాంటి ఘన చరిత్ర ఉన్న నగరంలో మానవ తప్పిదాలతో సమస్యలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలో ప్రధానంగా వాహనాల సంఖ్య పెరిగినందున వీటికి పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రవాణాలో రోడ్లు, రైల్వే, ఎయిర్‌పోర్టు, పోర్టు కీలకం. సికింద్రాబాద్, చర్లపల్లి రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేసుకున్నామని, మెట్రోను నిర్మించుకున్నామని తెలిపారు. తెలంగాణ రైజింగ్2047 ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని, తెలంగాణను క్యూర్, ప్యూర్, రేర్ అని మూడు జోన్లుగా విభజించుకున్నామని, 'క్యూర్' పరిధిని సర్వీస్ సెక్టార్‌గా, 'ప్యూర్'ను మాన్యుఫ్యాక్చర్ హబ్‌గా, 'రేర్'ను అగ్రికల్చర్ రంగంగా అభివృద్ధి చేయబోతున్నామని వెల్లడించారు. ఔటర్ రింగు రోడ్డు ఇన్‌సైడ్ కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ అని, ఈ ప్రాంతంలోని

మిగతా 2వ పేజీలో..

## ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?



- అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీసిన హరీశ్ రావు

**హైదరాబాద్, సిరి న్యూస్ మార్చి 23:**
ఎన్నికల ముందు ఆర్టీసీ ఉద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక గాలికొదిలేసిందని బీఆర్ఎస్ నేత హరీష్‌రావు మండిపడ్డారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలు, సంస్థ మనుగడపై ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

మిగతా 3వ పేజీలో..



## హామీలను విస్మరించినందునే అసెంబ్లీ ముట్టడి

### బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు

**హైదరాబాద్, సిరి న్యూస్ మార్చి:**
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 26 నెలలు పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలను పూర్తిగా విస్మరించిందని, రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఈరోజు బీజేపీ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టిందని రాష్ట్ర అధ్యక్షుడు

మిగతా 2వ పేజీలో..




## అసెంబ్లీలో ప్రైవేట్ బిల్లుకు బీఆర్ఎస్ నోటీస్

**హైదరాబాద్, సిరి న్యూస్ మార్చి 23:**
ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రైవేటు బిల్లు ప్రతిపాదించింది. ఈ మేరకు ఆ పార్టీ ఎమ్మెల్యేలు శాసనసభ కార్యదర్శికి నోటీసులు ఇచ్చారు. అంతేకాకుండా బిల్లు ప్రతిని సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌కు

మిగతా 3వ పేజీలో..



## మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం

- క్యూనెట్ సంస్థ వ్యవహారాలపై సిపి సజ్జన్నార్

**హైదరాబాద్, సిరి న్యూస్ మార్చి23:**
క్యూనెట్ సంస్థ మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం చేస్తోందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీపీ వీసీ సజ్జనార్ వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా మోసాలు చేస్తున్న క్యూనెట్ సంస్థపై దాడులు చేసి 32 మంది నిందితులను సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. సోమవారం క్యూనెట్ కేసుకు సంబంధించి బషీర్‌బాగ్ సీసీఎస్‌లో సజ్జనార్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించారు. 1998

మిగతా 3వ పేజీలో..

## దానం నాగేందర్ వ్యవహారంపై విచారణ

నోటీసులు జారీ చేసిన హైకోర్టు



2




## నేటు ప్రపంచ టిబి దినోత్సవం

- వాకథాన్‌లో ప్రజలో చైతన్యానికి కృషి
- నాపా ఆధ్వర్యంలో నేడు కెబిఆర్ పార్క్‌లో కార్యక్రమం
- వ్యాధిపట్ల ప్రజలు చైతన్యవంతం కావాలని పిలుపు

**హైదరాబాద్, సిరి న్యూస్ మార్చి23:**
మాయమైందనుకున్న క్షయ వ్యాధి మళ్లీ విజృంభిస్తోంది. చాపకింద నీరులా వ్యాప్తి చెందుతోంది. కేంద్రప్రభుత్వం కట్టడి చర్యలు తీసుకుంటున్నా, ప్రజల నిర్లక్ష్యం కారణంగా మళ్లీ

మిగతా 3వ పేజీలో..



## డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా పార్టీల ప్రచారం

- కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం
- దూరదర్శన్, రేడియోలో ఉచిత ప్రసారం

**న్యూఢిల్లీ, సిరి న్యూస్ మార్చి 23:**
నాలుగు అసెంబ్లీ ఎన్నికల వేళ భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ, రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీలకు ఉచిత ప్రసార సమయం కోసం డిజిటల్ వోచర్లను కేటాయిస్తున్నట్టు ప్రకటించింది. దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలో మాత్రమే ఈ ఉచిత ప్రసార అవకాశం ఉంటుంది. త్వరలో

మిగతా 2వ పేజీలో..

## తెలంగాణ కేబినేట్ భేటీ

- పలు బిల్లులపై చర్చించిన మంత్రివర్గం
- గిగ్ వర్కర్లకు రోణగా బిల్లు తెచ్చే ప్రతిపాదన
- మెట్రో స్వాధీన ప్రక్రియ వేగవంతం చేయాలని నిర్ణయం
- అడ్వకేట్స్ రక్షనకు చట్టం రూపొందించే ఆలోచన
- సిఎం రేవతం అధ్యక్షతన కేబినేట్ భేటీలో పలు నిర్ణయాలు



3



## మాది ఉద్యోగుల సంక్షేమ ప్రభుత్వమే

మొదటిపేజీ తరువాయి

తేదీనే వేతనాలు చెల్లిస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తదితరులు అసెంబ్లీలో అడిగిన ప్రశ్నలకు భట్టి విక్రమార్క సమాధానాలిచ్చారు. బీఆర్ఎస్ పెండింగ్‌లో పెట్టి వెళ్లిన మూడు డీఏలను తమ ప్రభుత్వం చెల్లించిందన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల భారం తప్పించుకునేందుకు గత ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయసును 58 నుంచి 61 సంవత్సరాలకు పెంచిందని, నాలుగో తరగతి ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 65 సంవత్సరాలకు పెంచిందని, దాంతో 17వేల మంది ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాల భారం ప్రజా ప్రభుత్వంపై పడిందని చెప్పారు. ఉద్యోగుల మెడికల్ బిల్లులను మొత్తం క్లియర్ చేశామని చెప్పారు. ఈ విషయంపై సభలో శ్వేత పత్రం విడుదల చేశామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రూ.40,150 కోట్లు బకాయిలు పెట్టిందని, ఆ బకాయిల్లో ఉద్యోగులకు సంబంధించిన బిల్లుల మొత్తం రూ.4,575 కోట్లు ఉన్నాయని, తమ ప్రభుత్వం వచ్చాక ఉద్యోగుల పెండింగ్ బిల్లులు క్లియర్ చేసేందుకు ప్రతినెలా రూ.700 కోట్లు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నదని వివరించారు. రాబోయే రోజుల్లో ఆ బకాయిలు త్వరితగతిన క్లియర్ చేసేందుకు రూ.700 కోట్లను రూ.1000 కోట్లకు పెంచాలని విధానపరమైన నిర్ణయం తీసుకునే ఆలోచన చేస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు యావత్ కేబినెట్ సభ్యులకు మానవీయ కోణం ఉన్నందునే ఉద్యోగులకు నగదు రహిత వైద్య చికిత్స కార్డులను అందుబాటులోకి తీసుకురాబోతున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి చెప్పారు. మీ ప్రభుత్వ కాలంలో పదేళ్లపాటు హెల్త్ కార్డుల కోసం ఉద్యోగ సంఘాలు అడిగి అలసిపోయాయని ఘాటుగా విమర్శించారు. ఉద్యోగి ప్రమాదవశాత్తు చనిపోతే ఆ కుటుంబానికి రూ.1.25 కోట్ల ప్రమాద బీమాను అమలు చేయబోతున్నామన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి దాదాపు రూ.6,146 కోట్లు క్లియర్ చేశామని, పీఆర్సీ నివేదిక రాగానే పరిశీలించి కొత్త పీఆర్సీ అమలుపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రస్తుతం నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిపై విధానపరమైన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగులపై ఆంక్షలు ఉండేవి.. తమ ప్రభుత్వం ఉద్యోగ సంఘాలతో నిత్యం సంప్రదిస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నదని చెప్పారు. ఉద్యోగ సంఘాల నేతలు ఏ సమయంలోనైనా ముఖ్యమంత్రిని, ఉప ముఖ్యమంత్రిని, మంత్రులను కలిసేందుకు పూర్తి స్వేచ్ఛ కల్పించామని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్థిక విధ్వంసం సృష్టించారని, వ్యవస్థలు పనిచేయకుండా చేశారని, ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేకుండా చేశారని భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు.





## దానం నాగేందర్ వ్యవహారంపై విచారణ

- నోటీసులు జారీ చేసిన హైకోర్టు

హైదరాబాద్, సిరి న్యూస్ మార్చి23:

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు తెలంగాణ హైకోర్టు నోటీసులు ఇచ్చింది. బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. దానం నాగేందర్ పార్టీ మారిన వ్యవహారంలో స్పీకర్ తీర్పును కొట్టివేయాలని ఏలేటి పిటిషన్ దాఖలు చేశారు. బీఆరఎస్ పార్టీ నుంచి గెలిచిన దానం నాగేందర్.. కాంగ్రెస్ నుంచి ఎంపీగా పోటీ చేశారని న్యాయస్థానం ద□ష్టికి ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీసుకొచ్చారు. ఇతర పార్టీ నుంచి నామినేషన్ వేసిన రోజు నుంచే ఆయన్ను అనర్హుడిగా ప్రకటించాలని కోరారు. ఈ సందర్భంగా కర్ణాటక, బిహార్‌లో ఇలాంటి పిటిషన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఆయన ప్రస్తావించారు. దీంతో కౌంటర్ దాఖలు చేయాలని దానం నాగేందర్‌తో పాటు స్పీకర్ గడ్డం ప్రసాద్, అసెంబ్లీ కార్యదర్శికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 16వ తేదీకి వాయిదా వేసింది.

## తెలుగు రాష్ట్రాల్లో పీజీ మెడికల్ సీట్ల భర్తీ

- కౌన్సెలింగ్ పొడిగింపుపై సుప్రీంకోర్టు విచారణ

న్యూఢిల్లీ, సిరి న్యూస్ మార్చి23:

తెలుగు రాష్ట్రాల్లో పీజీ మెడికల్ సీట్ల భర్తీ కౌన్సెలింగ్ పొడిగింపుపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. తెలుగు రాష్ట్రాల్లో కౌన్సెలింగ్ పొడిగింపునకు సంబంధించి అనుమతి ఇవ్వకపోవడంపై వివరణ ఇవ్వాలని మెడికల్ కమిషన్‌కు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులు పీజీ కోర్సుల్లో చేరేందుకు సిద్దంగా ఉన్నారని, సీట్లు వృథా కాకుండా చూడాలని సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. సీట్ల భర్తీ కౌన్సెలింగ్ పొడిగింపు అంశంపై విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఖాళీగా ఉన్న మెడికల్ పీజీ సీట్ల భర్తీ వ్యవహారంపై వైద్య విద్య కళాశాల యాజమాన్యాలు ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఫిబ్రవరి 28వ తేదీతో కౌన్సెలింగ్ ముగిసిందని, అయితే ఆ తేదీకి ఆంధ్రప్రదేశ్‌లో 246 సీట్లు, తెలంగాణలో 377 పీజీ సీట్లు భర్తీ కాలేదని న్యాయస్థానం దృష్టికి కాలేజీ యాజమాన్యాలు తీసుకువచ్చాయి. వీటిలో ఏపీలో సుమారు 45 కన్వీనర్ కోటా సీట్లు కూడా ఉన్నాయని జస్టిస్ పీఎస్ నర్సింహ, జస్టిస్ అలోక్ అరాథే ధర్మాసనం దృష్టికి యాజమాన్యాల తరపు న్యాయవాదులు తీసుకువచ్చారు. కాలేజీల్లో చేరేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉన్నారని, కానీ గడువు ముగియడంతో కౌన్సెలింగ్ ముగించారని యాజమాన్యాలు ప్రస్తావించాయి. గడువు పెంచాలని ఫిబ్రవరి 28వ తేదీకి ముందే జాతీయ మెడికల్ కమిషన్ (ఎనఎంసీ)కి సంబంధిత యూనివర్సిటీలు, కాలేజీలు విజ్ఞప్తి చేశాయి. యాజమాన్యాలు విజ్ఞప్తి చేసినా ఎనఎంసీ నుంచి ఎలాంటి సమాధానమూ రాలేదని కోర్టుకు న్యాయవాదులు చెప్పారు.



# భవిష్యత్ అభివృద్ధికి రోడ్ మ్యాప్

మొదటిపేజీ తరువాయి

కాలుష్య కారక పరిశ్రమలకు ఔటర్ రింగ్ రోడ్డు బయటకు తరలిస్తే మధ్యతరగతికి భూమి అందుబాటులోకి వస్తుందని, నగరం నివాస యోగ్యంగా మారుతుందని అన్నారు. రోడ్లను అండర్ పాస్, సర్ఫేస్, ఎలివేటెడ్ కారిడార్ అని మూడు భాగాలుగా అభివృద్ధి చేసుకుంటున్నామని, ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు ప్రణాళికలు రచించామని సీఎం వివరించారు. 29 ప్రాంతాల్లో జరుగుతున్న పనుల ప్రణాళికలు మీ ముందు పెట్టామని, ఎల్ అండ్ టీతో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం మెట్రోను స్వాధీనం చేసుకునేందుకు నిర్ణయించిందని, మెట్రోలో లాస్ట్ మైల్ కనెక్టివిటీ లేదని. అందుకే మెట్రోను విస్తరిస్తున్నామని చెప్పారు. మెట్రో విస్తరణకు కేంద్రం సానుకూలంగా స్పందించిందని, త్వరలోనే విస్తరణను చేపట్టబోతున్నామని అన్నారు.

బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి అండర్ పాస్

బేగంపేట్ ఎయిర్‌పోర్టు నుంచి కూడా అండర్ పాస్ రోడ్డుకు అనుమతి తీసుకొచ్చామని, దేశంల్ రన్ వే కింద ఇలాంటి రోడ్డు ఎక్కడా లేదని పేర్కొన్నారు. నల్లగొండ, విజయవాడ రోడ్డులో ఎలివేటెడ్ కారిడార్లను పూర్తి చేసుకుంటున్నామని, నగరంలో సిగ్నల్ దగ్గర ఆగే వ్యవస్థను తగ్గించి ప్రయాణం సాఫీగా సాగేలా చేయాలనేది తమ ప్రయత్నమని, కొంత కఠినం అనిపించినా ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు తొలగించి ప్రజల ప్రాణాలు కాపాడాలనుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఆ చిరు వ్యాపారుల కోసం ఎక్కడైనా స్థలాన్ని కేటాయించి అక్కడ వ్యాపారాలు చేసుకునేందుకు ప్రోత్సహిద్దామన్నారు. కేబీఆర్ పార్కు దగ్గర మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేశామని, సంస్కరణల్లో భాగంగా ఇలాంటి చర్యలను చేపడుతున్నామని వివరించారు. హైదరాబాద్ దిల్లీ లాంటి నగరంలా మారవద్దనే హిల్ట్ పాలసీ తీసుకొచ్చామన్నారు. ఇండస్ట్రియల్ జోన్‌కు మల్టీ జోన్‌గా భూమిని బదలాయిస్తున్నాం తప్ప యాజమాన్య హక్కులు ఎవరికీ అందించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ స్పష్టం చేశారు. గండిపేట నుంచి గౌరెల్లి వరకు మూసీ వెంట సిటీ మధ్యలో నుంచి ఎలివేటెడ్ కారిడార్ నిర్మించబోతున్నామని, కేవలం 40 కి.మీ ప్రయాణంతో చేరుకోవచ్చని, పారదర్శకంగా పనులు జరిగేలా ప్రతీ విభాగానికి ఒక పాలసీని తీసుకొచ్చామని ప్రకటించారు. ఇప్పుడు మనం దృష్టి సారించాల్సింది గుడ్ గవర్నెన్స్‌పై కాదని, స్మార్ట్ గవర్నెన్స్‌పైన అని, పరిపాలన సౌలభ్యం, అధికారుల మధ్య సమన్వయం ఉండేలా కోర్ అర్బన్ రీజియన్ ఎకానమి పరిధిని ఒకే విధానంగా తీసుకొచ్చామని, హైదరాబాద్ నగరాన్ని ప్రణాళికాబద్ధంగా మూడు కార్పొరేషన్లుగా విభజించాం.. నాలుగు కమిషనరేట్లు ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. భవిష్యత్ అభివృద్ధి కోసం రోడ్ మ్యాప్‌ను తయారు చేసుకున్నామన్నారు.

**మూసీపై రాజకీయాలు చేయొద్దు :**

**ఎవరినీ నిరాశ్రయులను చేయం**



మూసీ రివర్ డెవలమెంట్ కార్పొరేషన్ ప్రారంభించింది తామే అని సిరిసిల్ల ఎమ్మెల్యే చెప్పారని, ప్రారంభించి మీరు వదిలేస్తే తాము ముందుకు తీసుకెళుతున్నామని చెప్పారు. మూసీ ప్రక్షాళనపై ఎందుకు రాజకీయం చేస్తున్నారు అని ప్రశ్నించారు. ప్రాజెక్టును ఆపాలన్న ఆలోచన నుంచి బయటకు రండి.. రాజకీయ ప్రయోజనాలు పక్కనపెట్టండి.. నాకు సూచనలు ఇవ్వడానికి ఇబ్బంది అనుకుంటే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం, శ్రీధర్‌బాబులతో ఒక కేబినెట్ సబ్ కమిటీ వేస్తాం.. మీ సలహాలు, సూచనలను కమిటీకి సమర్పించండి అని చెప్పారు. తాము ఎవరినీ నిరాశ్రయులను చేయడంలేదు.. మూసీ పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ఎవరినీ నిరాశ్రయులను చేయం.. పునరావాసం కల్పిస్తానని మీ ద్వారా ప్రభుత్వం మాట ఇస్తున్నది.. ఏ ఒక్కరికీ నష్టం చేయం.. మెరుగైన వసతులు కల్పిస్తాం అని మూసీ పరివాహక ప్రజలకు భరోసా ఇచ్చారు. మూసీ నిర్వాసితులు రాజకీయ పార్టీల ఉచ్చులో పడవద్దని కోరుతున్నానన్నారు. అధికారులు మీకు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాజకీయ పార్టీలు ప్రజల్లో అపోహలు సృష్టించొద్దు.. అభివృద్ధిని అడ్డుకోకండి అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఉద్యోగులకు ప్రమాద బీమా చరిత్రాత్మకం

- ఇందిరమ్మ రాజ్యంలో ఉద్యోగుల క్షేమమే ప్రాధాన్యం
- విద్యుత్ ఉద్యోగ కుటుంబాలకు బీమా చెక్కుల పంపిణీ

హైదరాబాద్, సిరి న్యూస్ మార్చి 23:

విధి నిర్వహణలో మరణించిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలను ఆదుకునే కార్యక్రమం చరిత్రాత్మకమని, ఇలాంటి పథకం దేశంలో మరెక్కడా లేదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని మంత్రిమండలి ఉద్యోగుల క్షేమం కోసం ఆలోచన చేసి కేబినెట్‌లో ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలకు అసెంబ్లీ హాల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క రూ.కోటి చొప్పున ప్రమాద బీమా చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు దురదృష్టవశాత్తు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబం రోడ్డున పడే ప్రమాదం ఉందని, యజమానిపై ఆధారపడిన జీవితాలు తారుమారవుతున్న తీరును తాము గమనించామని తెలిపారు. ఏ ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి ఇలాంటి నిస్సహాయ స్థితి రాకూడదన్న మానవీయ ఆలోచనతోనే దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.1.20 కోట్ల భారీ ప్రమాద బీమాను రాష్ట్రంలో అమలు చేస్తున్నామని ప్రకటించారు. ప్రమాద బీమా పథకం ద్వారా విద్యుత్ సంస్థల్లోని 51 వేల మందికిపైగా, సింగరేణి సంస్థలోని 41 వేల మంది, రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు 7.57 లక్షల మంది కుటుంబాల్లో ఈ పథకం భరోసాను కల్పిస్తుందని వివరించారు. ప్రజా ప్రభుత్వం రాగానే విద్యుత్ ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సింగరేణి, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్, ట్రాన్స్‌కో సంస్థల్లో పైలట్ ప్రాజెక్టుగా ఈ పథకాన్ని ఇప్పటికే ప్రారంభించామని భట్టి గుర్తు చేశారు. ఈ క్రమంలోనే దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలో అసిస్టెంట్ లైన్‌మన్‌గా పనిచేస్తూ 2025 అక్టోబర్ 10న మరణించిన వరుస సురేష్, మహబూబ్‌నగర్ సర్కిల్ సివిల్ విభాగంలో ఆర్టిజన్‌గా పనిచేస్తూ 2025 ఏప్రిల్ 19న మరణించిన ముక్తార్ బేగ్ కుటుంబాలకు రూ.1.20 కోట్ల చొప్పున బీమా చెక్కులను అందజేసి ప్రభుత్వం అండగా నిలిచిందని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వీరి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఒక కుటుంబంలో ఆదాయం తెచ్చే వ్యక్తి అకస్మాత్తుగా దూరమైతే ఆ కుటుంబం పడే మానసిక వేదనతోపాటు వారు ఎదుర్కొనే ఆర్థిక విపత్తు వర్ణనాతీతమని, ఆ అభద్రతాభావం ఏ ఒక్క తెలంగాణ బిడ్డకూ ఉండకూడదన్నదే ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ప్రపంచంలోని ఏ అభివృద్ధి చెందిన దేశానికీ సాధ్యం కాని రీతిలో ఒక మహత్తర జీవిత బీమా పథకాన్ని ఈ బడ్జెట్‌లో ప్రవేశపెట్టామన్నారు. పేద, మధ్యతరగతి, ధనిక అనే తేడా చూడకుండా రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు, ప్రతి కుటుంబానికి రూ.5లక్షల చొప్పున ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు, గడ్డం వివేక్, అజారుద్దీన్, ఎనర్జీ సెక్రటరీ నవీన్ మిట్టల్ తదితరులు పాల్గొన్నారు.



# డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా పార్టీల ప్రచారం

మొదటిపేజీ తరువాయి

అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమబెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ ఉచిత ప్రసార అవకాశం కల్పించింది. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని 39ఏ సెక్షన్ కింద రాజకీయ పార్టీలకు ఈ అవకాశం కల్పిస్తున్నట్టు ఈసీఐ ఒక ప్రకటనలో తెలిపింది. ఎన్నికలు జరగనున్న ఐదు రాష్టాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలకు ఐటీ ఎలాట్‌ఫాం ద్వారా ఈ డిజిటల్ టైమ్ వోచర్లు జారీ చేస్తున్నట్టు పేర్కొంది. ఈ బ్రాడ్‌కాస్ట్ విండో అభ్యర్థుల జాబితా విడుదలైన తేదీ నుంచి ప్రారంభమై పోలింగ్‌కు రెండ్రోజుల ముందు వరకూ కొనసాగుతుందని తెలిపింది. రాష్ట్ర/యూటీ స్థాయిలో పారదర్శకంగా డ్రా నిర్వహించడం ద్వారా బ్రాడ్‌కాస్ట్ స్లాట్‌లు నిర్ధారిస్తారు. ప్రతి పార్టీకి దూరదర్శన్, అల్ ఇండియా రేడియాలో 45 నిమిషాల ఉచిత ప్రసార సమయం కేటాయిస్తారు. గత అసెంబ్లీ సమయంలో పార్టీల పనితీరు ఆధారంగా కూడా అదనపు ప్రసార సమయం కేటాయించే వీలుంటుంది. సాంకేతిక, రెగ్యులేటరీ ప్రమాణాలకు అనుగుణంగా రాజకీయ పార్టీలు ట్రాన్స్‌క్రిప్టులు, రికార్డింగ్‌లను ముందుగానే సమర్పించాల్సి ఉంటుంది. ఆయా రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను సమష్టిగా వ్యక్తం చేసేందుకు వీలుగా ప్రసార భారతి ప్యానెల్ డిస్కషన్లు, డిబేట్లను కూడా నిర్వహిస్తుంది. చిత ప్రసార సమయం కేటాయింపు ద్వారా రాజకీయ పార్టీలు తమ విధానాలను, ప్రచారాన్ని ప్రజల్లోకి సులభంగా తీసుకువెళ్లవచ్చని ఈసీఐ భావిస్తోంది. ఇది ఎన్నికల పక్రియలో పారదర్శకతను పెంచి, సమాన అవకాశాలు కల్పించే డిజిటల్ చొరవగా పేర్కొంటోంది. ఇటీవల ఐదు రాష్టాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ ప్రకటించింది. కేరళ, అస్సాం, పుదుచ్చేరిలో ఒకే దశలో ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుండగా, తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ జరుగుతుంది. పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్ ఉంటుంది. నాలుగు రాష్టాలు, పుదుచ్చేరిలో మే 4న ఫలితాలు వెలువడతాయి.

# హామీలను విస్మరించినందునే అసెంబ్లీ ముట్టడి

మొదటిపేజీ తరువాయి

రామచందర్‌రావు తెలిపారు. అసెంబ్లీ ముట్టడి అనంతరం మీడియాతో మాట్లాడారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతా గ్యారంటీలన్నింటినీ పక్కనబెట్టి అమలు చేసినట్లు ప్రభుత్వం అబద్ధపు ప్రచారం చేస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతు, యువత, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ప్రత్యేక డిక్లరేషన్లు విడుదల చేసి లక్షలాది కుటుంబాలను నమ్మించిందని, అధికారంలోకి వచ్చాక వాటి అమలు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. రైతులకు ఇంకా రైతు భరోసా కింద ఎకరానికి రూ.45,000 వరకు ప్రభుత్వం బకాయిలు చెల్లించాల్సి ఉందని, దాదాపు రూ.8,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉండటంతో విద్యాసంస్థలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నాయని తెలిపారు. దివ్యాంగుల పెన్షన్లు, మహిళల పెన్షన్లు, రిటైర్డ్ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ విషయంలో కూడా నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందన్నారు. తాము ఎన్నిసార్లు లేఖలు రాసినా ప్రభుత్వం స్పందించడం లేదని, ఈ పరిస్థితుల్లో ప్రజల తరపున ప్రశ్నించడానికి, వారి వాణిని వినిపించడానికి బీజేపీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి చేపట్టామని చెప్పారు. తమను అసెంబ్లీ వద్ద అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అణచివేత ధోరణికి నిదర్శనమన్నారు. దాదాపు తొమ్మిది పోలీస్ స్టేషన్లలో 800మందికిపైగా కార్యకర్తలను అందులో 150మంది మహిళలు, యువమోర్చా కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. అర్ధరాత్రి నుంచే తమ నాయకులను గృహ నిర్బంధం చేశారంటూ వివిధ జిల్లాల నుంచి హైదరాబాద్‌కు వస్తున్న వేలాది కార్యకర్తలను మార్గమధ్యంలోనే అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని రామచందర్‌రావు హెచ్చరించారు. గ్యారంటీలు, హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నామన్నారు.

**అరెస్టులతో అణచివేయలేరు :**
**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**



కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా బీజేపీఆధ్వర్యంలో చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు సహా సీనియర్ నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వంలో నెలకొన్న అభద్రతాభావానికి అద్దంపడుతోందన్నారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వ తీరును నిరసించే హక్కు కూడా ప్రతిపక్ష పార్టీలకు లేకుండా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన నడుస్తోందా? లేక పోలీస్ బలగాలతో పాలిస్తున్నారా అని ప్రశ్నించారు. శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తున్న బీజేపీ నేతలను అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. అరెస్టులు, లాఠీచార్జిలతో ప్రజా సమస్యలపై బీజేపీ చేస్తున్న పోరాటాన్ని అణచివేయలేరని స్పష్టం చేశారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన 6 గ్యారంటీలు ఏమయ్యాయని ప్రశ్నిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఉలిక్కిపడుతోందని నిలదీశారు. ప్రజాపాలన పేరుతో యువత, రైతులు, మహిళలు సహా సమాజంలోని అన్ని వర్గాలను నిట్టనిలువునా మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కారుకు కమీషన్ల మీద ఉన్న శ్రద్ధ ప్రజాసంక్షేమంపై ఏమాత్రం లేదనేది సుస్పష్టమన్నారు. రానున్న రోజుల్లో ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని కిషన్‌రెడ్డి హెచ్చరించారు.

# మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం

మొదటిపేజీ తరువాయి



నుంచి క్యూనెట్ నిర్వాహకులు వివిధ రకాల పేర్లతో మోసాలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. ప్రొడక్ట్ ముందు చూపెడుతూ వెనకాల మోసం చేసి డబ్బులు దండుకోవడమే క్యూనెట్ సంస్థ నిర్వాహకుల టా`ర్గెంట్ అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ నగరంలో 22 మంది బాధితులు తెలిపిన వివరాల మేరకు కేసులు నమోదు చేశామని అన్నారు. క్యూనెట్ కీలక ఆధారాల కోసం 30 టీమ్‌లతో ఈ కేసును ఛేదించామని తెలిపారు. సిద్దిపేటలో హరికృష్ణ అనే బాధితుడు రూ.5 లక్షలు మోసపోయారని అన్నారు. హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్యూనెట్ సంస్థ కార్యకలాపాలపై దృష్టిసారించామని చెప్పుకొచ్చారు. క్యూనెట్ సంస్థ చెప్పేది ఒక్కటని, చేసేది ఇంకొకటంటూ బాధితుడు సూసైడ్ నోట్ రాసి చనిపోయారని అన్నారు. వెల్‌నెస్ ప్రొడక్ట్స్, బిస్కెట్స్, హెల్త్‌ఫుడ్స్ తయారీ పేరిట ప్రజల్లోకి వెళ్తూ ట్రాప్‌లోకి దించుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. క్యూనెట్ సంస్థలో చేరే వ్యక్తులకు ముందు ఇష్టపూర్వకంగా చేరుతున్నామని బాండ్ పేపర్లపై రాయించు కొన్న తర్వాతే ఈ సంస్థలోకి తీసుకుంటారని తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను టా`ర్గెంట్ చేస్తూ వాళ్లకు ప్రొడక్ట్ చూపెట్టి సైడ్ ఇన్‌కమ్ పేరుతో ట్రాప్ చేస్తున్నారన్నారు. ఉద్యోగస్థులు పెట్టుబడి పెట్టడానికి డబ్బులు లేకపోతే వాళ్లే ఫ్రైవేట్ `గనాన్స్ ద్వారా ఇప్పించి అధికంగా డబ్బులు వసూలు చేశారని తెలిపారు. నెలరోజులుగా క్యూనెట్ సంస్థపై దర్యాప్తు చేసి పూర్తి స్థాయిలో ఆధారాలను సేకరించి అరెస్ట్ చేశామని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 32 మంది నిందితులను అరెస్ట్ చేశామని.. 32 మందిలో 11 మంది మహిళలు ఉన్నారని ప్రస్తావించారు. చాలామంది ఇండియన్ డైరెక్ట్ సె`లలెర్స్‌గా ఏర్పడి బిజినెస్ చేస్తున్నారని అన్నారు. డైరెక్ట్ ప్రొడక్ట్ సెల్లింగ్ పేరుతో మనీ స్కాంలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.







# నేటు ప్రపంచ టిబి దినోత్సవం

మొదటిపేజీ తరువాయి

వ్యాప్తిం చెందుతోంది. వ్యాధి బారిన పడ్డవారు సరిగా గుర్తించకపోవడం, వైద్యుల సలహాలు పాటించక పోవడం, సరైన చికిత్స తీసుకోక పోవడం వంటి కారణాలతో మళ్లీ వ్యాప్తి చెందుతోంది. ఈ క్రమంలో సామాజిక బాధ్యతయగా గుర్తించిన యువ వైద్యులు ఓ బృందంగా ఏర్పడి ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు, చైతన్యం చేయడానికి పూనుకున్నారు. హైదరాబాద్ నగరంలో పెద్ద ఎత్తు ప్రచార కార్యక్రమాలకు దిగారు. 24న మంగళవారం ప్రపంచ టిబి దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజల్లో చైతన్యం కోసం వాకథాన్ నిర్వహించారు. ఆదివారం సంజీవయ్యపార్క్‌లో నిర్వహించిన వాకథాన్‌తో పాటు మంగళవారం కెబిఆర్ పార్క్‌లో కూడా దీనిని నిర్వహించబోతున్నారు. న్యూ ఏజ్ పల్మనాలజిస్ట్స్ అసోసియేషన్ కోర్ కమిటీ నాపా ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టింది. ఇందులో ప్రముఖ పల్మనాలజిస్టు డాక్టర్లు డా. వివేక్ వర్ధన్ వీరపనేని,డా. బి. అనిరుధ్,డా. రోహిత్ రెడ్డి,డా. గోవర్ధన్ రెడ్డి, డా. కె. ప్రశాంతి,డా. ఉపేంద్ర, డా. ఓబుల్ రెడ్డిలు ఉన్నారు. వీరంతా కలసి ఈకార్యక్రమం ద్వారా ప్రజాచైతన్యం కోసం వాకథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీనియర్ పల్మనాలజిస్టు డాక్టర్లు డా. విష్ణున్ రావు వీరపనేని,డా. సుధాకర్ కంది,డా. టిఎలఎన్ స్వామి,డా. దయానంద్ తదితరులు పాల్గొన్నారు. ప్రతి మూడు నిముషాలకు ఇద్దరు వ్యక్తులు టిబి కారణంగా చనిపోతున్నారని, ఇది అత్యంత బాధాకరమైన విషయమని, ప్రజలు చైతన్యం కావాలని నాపా ప్రతినిదులు సూచించారు. టిబికి ఆధునిక వైద్య చికిత్స అందుబాటులో ఉందని, ఇది క్యూరబుల్ అని అన్నారు. ప్రపంచ జనాభాలో నాలుగింట ఒక వంతు మంది క్షయవ్యాధి బారినపడుతున్నారని అన్నారు.ఏళ్ళ తరబడి క్షయవ్యాధి అనేది వైద్యపరమైన చిక్కులు, సామాజిక మరియు ఆర్థిక ఇబందులు చూపుతుందని అన్నారు. ఈ క్షయవ్యాధి ప్రపంచ మరణానికి ప్రధాన కారణం. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచవ్యాప్తంగా 18 లక్షల మరణాలతో 1.04 కోట్ల కొత్త కేసులు నమోదైనవి అని నివేదించిందని అన్నారు. అవగాహనను పెంచడానికి, ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని 1982 నుండి ప్రతి సంవత్సరం మార్చి 24న జరుపుకుంటున్నామని అన్నారు. తమ బాధ్యతగా నాపా ప్రతినిధులంతా కలసి ప్రజలను చైతన్యం చేఏందుకు ముందుకు వచ్చామని నాపా ప్రతినిధి డాక్టర్ వివేక వర్ధన్ వీరపనేని అన్నారు. వాడుక భాషలో టిబిగా పిలిచే క్షయ వ్యాధి వల్ల ప్రతి సంవత్సరం అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ వ్యాధి మైకోబ్యాక్టీరియం ట్యుబర్‌కులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపిస్తుంది. కానీ మెదడు, మూత్రపిండాలు మరియు వెన్నెముక వంటి శరీరంలోని ఇతర భాగాలపై కూడా ఇది ప్రభావం చూపిస్తుందని అన్నారు. అందువల్ల ప్రజలు అప్రమత్తం కావలని, సకాలంలో వైద్యుల సలహాలు తీసుకుని, చికిత్సకు సిద్దం కావాలన్నారు. తాము నిర్వహించే వాకథాన్ ప్రజల్లో చైతన్యం కలిగిస్తే అంతకు మించిన లక్ష్యం మరోటి లేదన్నారు.





# అసెంబ్లీలో ప్రైవేట్ బిల్లుకు బీఆర్ఎస్ నోటీస్

మొదటిపేజీ తరువాయి

అందజేశారు. బిల్లును ఈ సమావేశాల్లోనే అనుమతించాలని కోరారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే ప్రైవేట్ మెంబర్ బిల్లుకు సంబంధించిన నోటీసును స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ఎమ్మెల్యేలు అందజేశారు. ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లుతో ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే అవకాశం ఉంటుందని కేటీఆర్ వెల్లడించారు. అత్యంత కీలకమైన ఈ బిల్లును ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రవేశపెట్టడానికి అనుమతించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌తో పాటు అసెంబ్లీ సెక్రటరీకి కూడా బిల్లుకు సంబంధించిన నోటీసులు అందజేశారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్యేలు జగదీష్‌రెడ్డి, మల్లారెడ్డి, కేపీ వివేకానందా, సుధీర్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, చింతా ప్రభాకర్, అనిల్ జాదవ్, మానిక్‌రావు, దాసోజ్ శ్రవణ్‌కుమార్, శంభీపూర్ రాజు, మాదవరం కృష్ణారావు, కల్వకుంట్ల సంజయ్, కౌశిక్ రెడ్డి తదితరులున్నారు.

# ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?

మొదటిపేజీ తరువాయి

మొన్నటి గవర్నర్ ప్రసంగంలో మహిళలకు ఉచిత ప్రయాణం వల్ల రూ.9,200 కోట్లు ఆదా అయిందని ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంది. మరి ఆ రూ.9,200 కోట్లను ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందా లేదా? ఒకవేళ ఇంకా చెల్లించకపోతే ప్రభుత్వం ఆర్టీసీకి ఎంత బాకీ ఉందో రవాణా శాఖ మంత్రి స్పష్టంగా చెప్పాలని నిలదీశారు. ప్రస్తుతం ఆర్టీసీ లాభాల్లో ఉందా? నష్టాల్లో ఉందా అని కూడా ప్రశ్నించారు. ఒకవేళ సంస్థ లాభాల్లోనే ఉంటే కార్మికులకు చెల్లించాల్సిన బెనిఫిట్స్, ఎరియర్స్, సీసీఎస్ బకాయిలను ఎందుకు ఇవ్వడం లేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు కొత్త పీఆర్సీ బకాయి ఉండి మూడేళ్లు అవుతోంది. వారు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఆ కొత్త పీఆర్సీని ఎప్పటినుంచి అమలు చేస్తారో స్పష్టం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల



మేనిఫెస్టోలో ఆర్టీసీ యూనియన్లను పునరుద్ధరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చిందని, దాన్ని ఎప్పటిలోగా అమలు చేసి యూనియన్లను పునరుద్ధరిస్తారో మంత్రి సూటిగా చెప్పాలని నిలదీశారు. గత బీఆరఎస్ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ నిర్ణయం తీసుకుని గెజిట్ నోటిఫికేషన్ కూడా జారీ చేసిందని గుర్తు చేశారు. మరి ఆ ఉద్యోగులను ఏ డేట్ ఆఫ్ అపాయింట్‌మెంట్ నుంచి ప్రభుత్వ ఉద్యోగులుగా ఈ ప్రభుత్వం గుర్తిస్తుందో తేల్చి చెప్పాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చాలా నియోజకవర్గాల్లో, సిద్దిపేట సహా పలు డిపోల్లో బస్సుల సంఖ్య దారుణంగా తగ్గిపోయింది.. కొత్త బస్సులు వేయాలని ప్రజలు అడుగుతుంటే తమ దగ్గర సరిపడా బస్సులు లేవు అని డిపో మేనేజర్లు చేతులెత్తేస్తున్నారు., ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులు ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉందా.. ఇప్పటికే కాలం చెల్లిన పాత బస్సుల స్థానంలో కొత్త బస్సులను ఎప్పుడు ఇస్తారో చెప్పాలి అని హరీష్‌రావు మంత్రిని ప్రశ్నించారు. ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. దాటవేత ధోరణి మాని కార్మికుల న్యాయమైన డిమాండ్లను, బస్సుల కొరత సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# కాంగ్రెస్ హామీలకు దిక్కులేదు

- మండిపడ్డ మాజీమంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల, సిరి న్యూస్ మార్చి23:

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎక్కడా కూడా అమలు కావడం లేదని బీఆరఎస్ నాయకుడు , మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల పట్టణం అంబేద్కర్ కళా భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్ పాలనపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడి సగం రోజులు గడిచిపోయాయని, ఇచ్చిన హామీలు ఏమయ్యాయని, ఇంకెన్ని రోజులు ప్రజలను మభ్య పెడుతారని ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కార్ అత్యంత అవినీతిమయమైందని, మంత్రులు మధ్య వాటా పంచాయితీ ఎప్పుడూ చూడలేదని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులకు ప్రజల సంక్షేమం,అభివృద్ధిపై పట్టింపు ఉండదని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూడున్నర లక్షల కోట్లు అప్పు చేసిందని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చెప్పారని, బీఆరఎస్ పదేళ్ల పాలనలో రెండు లక్షల ఎనబై వేల కోట్లు మాత్రమే అప్పు చేసిందని కేంద్రం పార్లమెంట్‌లో చెప్పిందని గుర్తు చేశారు. మూడేండ్లు పూర్తి కాక ముందే మూడున్నర లక్షల కోట్లు అప్పు చేసి ఏం చేశారని ప్రభుత్వాన్ని లక్ష్మారెడ్డి నిలదీశారు. బీఆరఎస్ చేసిన అప్పులు కడుతున్నామని అవాస్తవాలు చెబుతున్నారని విమర్శించారు. మూడున్నర లక్షల కోట్ల అప్పుతో మీరు చేసిన పనులు కనిపించడం లేదు. ప్రాజెక్టులు లేవు. సంక్షేమం లేదు. హామీల అమలు లేదని అన్నారు. రైతు భరోసా నిధులు మూడుసార్లు ఎగ్గొట్టి మోసం చేశారని ఆరోపించారు. బడ్జెట్‌లో అంకెల గారడీతో అభివృద్ధి సాధ్యం కాదని, పేపర్‌లో మాత్రమే అంకెలను అటు ఇటు మార్చి చెప్పినంత మాత్రాన క్షేత్రస్థాయిలో ఫలితాలు రావని పేర్కొన్నారు

# సీఎం వద్దకు జీవిత ఖైదీల విడుదల ఫైల్

- హర్షం వ్యక్తం చేసిన మానవ హక్కుల వేదిక
- నాలుగు నెలలకోసారి అర్హుల జాబితా రూపొందించాలి
- ప్రభుత్వాన్ని కోరిన సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు

హైదరాబాద్, సిరి న్యూస్ మార్చి 23:

రాష్ట్ర ప్రభుత్వ హోం శాఖ సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ముందస్తు విడుదలకు అర్హులైన జీవిత ఖైదీల జాబితాను ఖరారు చేసినట్లు తెలిసింది. ఈ జాబితాలో విడుదల కోసం 102 మంది జీవిత ఖైదీలు (వారిలో ఆరుగురు మహిళలు) ఉన్నారని, ఆ ఫైల్ తుది ఆమోదం కోసం ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపినట్లు తెలుస్తున్నది. ఈ నిర్ణయంపై ఖైదీల కుటుంబ సభ్యులు, మానవ హక్కుల వేదిక నేతలు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో గత ఏడాది అక్టోబర్ 27న జారీ చేసిన జీవో నెం.126 (హోం శాఖ సర్వీసెస్5) ప్రకారం ప్రతి నాలుగు నెలలకు ఒకసారి అర్హులైన జీవిత ఖైదీల జాబితాను సిద్ధం చేసి ఇందుకోసమే ఏర్పడ్డ సమీక్ష కమిటీ ముందు ఉంచాలని స్పష్టంగా పేర్కొన్న విషయాన్ని వారు ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. ప్రస్తుతం ఫేజ్ 3 (1 ఫిబ్రవరి నుండి 15 సెప్టెంబర్ 2025 వరకు) పూర్తయిన నేపథ్యంలో ఫేజ్ 1 (1 జనవరి నుండి 31 మార్చి)కు సంబంధించిన అర్హుల జాబితా సిద్ధం చేసే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభం కావాల్సి ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఆమోదానికి పంపిన 102 మంది జీవిత ఖైదీల విడుదల ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని, పై జీవోలో పేర్కొన్న విధంగా ప్రతి నాలుగు నెలలకు జాబితాల సిద్ధత, సమీక్ష ప్రక్రియను





కచ్చితంగా అమలు చేయాలని వారు కోరారు. ప్రస్తుతం సిద్ధం అవుతున్న తదుపరి జాబితాలో ఉన్న అర్హులైన ఖైదీలను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విడుదల చేయడానికి పరిశీలించాలన్నారు. ప్రభుత్వం న్యాయం, సంస్కరణ, మానవతా దృక్పథాన్ని ప్రదర్శించి జీవిత ఖైదీల విడుదల ప్రక్రియ కొంసాగిస్తుందని ఆశిస్తున్నామని మానవ హక్కుల వేదిక కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడు ఎస్.జీవన్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.తిరుపతయ్యలు తెలిపారు.






# విద్యుత్‌శాఖలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు మరణం

- రెండు కుటుంబాలకు కోటి చొప్పున చెక్కులు అందచేత

హైదరాబాద్, సిరి న్యూస్ మార్చి23:

విద్యుత్ శాఖలో పనిచేస్తూ విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబాలకు రూ.1 కోటి చొప్పున ప్రమాద బీమా చెక్కులు అందజేసిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అందేశారు. మృతిచెందిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుంచి పది లక్షలకు పెంచాం. సీపెక్ సర్వే ప్రకారం తేలిన కుటుంబాలన్నింటికీ రూ. 5 లక్షల బీమా వర్తిస్తుంది కుటుంబ పెద్ద మరణించినప్పుడు ఆ కుటుంబం వీధిన పడొద్దని భావనతో కుటుంబ బీమా తీసుకొచ్చాం అని ఈ సందర్భంగా సిఎం అన్నారు.విద్యుత్, సింగరేణి కార్మికులకు రూ. కోటి పైన ప్రమాద బీమా సౌకర్యం కల్పించాం అన్నారు. విద్యుత్ శాఖలో పని చేస్తూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఓర్సు సురేశ్, ముక్తార్ బేగ్ కుటుంబ సభ్యులకు రూ.కోటి చొప్పున చెక్కులు రేవంత్ రెడ్డి అందచేశారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల్లో మనోధైర్యం నింపేందుకే అసెంబ్లీ సమావేశాల సమయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టాం అన్నారు.





# తెలంగాణ కేబినేట్ భేటీ

- పలు బిల్లులపై చర్చించిన మంత్రివర్గం
- గిగ్ వర్కర్లకు రోణగా బిల్లు తెచ్చే ప్రతిపాదన
- మెట్రో స్వాధీన ప్రక్రియ వేగవంతం చేయాలని నిర్ణయం
- అడ్వకేట్స్ రక్షనకు చట్టం రూపొందించే ఆలోచన
- సిఎం రేవతం అధ్యక్షతన కేబినేట్ భేటీలో పలు నిర్ణయాలు

హైదరాబాద్, సిరి న్యూస్ మార్చి23:



ఈ అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టాలసిన మొత్తం 10 కీలక అంశాలపై కకేబినేట్‌లో చర్చ జరిగినట్లు తెలుస్తోంది. సభలో ప్రవేశపెట్టాల్సిన మూడు ముఖ్య బిల్లులపై కేబినెట్ సభ్యులు సమగ్రంగా చర్చించారని సమాచరం. ముఖ్యంగా గిగ్ వర్కర్ల సంక్షేమ బిల్లుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. అసెంబ్లీ కమిటీ హాల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం సోమవారం సాయంత్రం జరిగింది. రాష్ట్రంలో సుమారు 3 నుంచి 4 లక్షల మంది గిగ్ వర్కర్లకు ప్రయోజనం చేకూరేలా ఈ బిల్లును రూపొందించినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ బిల్లులో గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు అందించే విధంగా ప్రతిపాదనలు ఉన్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా కోర్ అర్బన్ యాక్ట్ డ్రాఫ్ట్ బిల్లుపై కూడా కేబినెట్‌లో చర్చ కొనసాగినట్లు సమాచారం. మొత్తంగా ఈ కేబినెట్ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.విద్వేషపూరిత ప్రసంగాలు.. నేరాల నిరోధక బిల్లు, తెలంగాణ ప్లాట్‌ఫామ్ ఆధారిత గిగ్ వర్కర్ల బిల్లు, తెలంగాణ అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లులకు ఆమోదం తెలిపింది. ఎలఅండ్‌టీ నుంచి మెట్రో స్వాధీన పక్రియ వేగవంతం చేయాలని నిర్ణయించింది. ప్రభుత్వం తరపున లావాదేవీల నిర్వహణ బాధ్యతను హెచఎంఆరఎల్‌కు అప్పగించింది. కులగణనపై జస్టిస్ సుదర్శన్‌రెడ్డి కమిటీ ఇచ్చిన నివేదికకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. నిపుణుల కమిటీ నివేదికను పరిశీలించే బాధ్యత క్యాబినెట్ సబ్‌కమిటీకి అప్పగించింది. రోహిత్ వేముల చట్టం విధివిధానాల కోసం సబ్ కమిటీ ఏర్పాటు చేస్తూ తీర్మానించింది. ఈ కమిటీ ఛైర్మన్‌గా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కమిటీ సభ్యులుగా మంత్రులు దామోదర రాజనరసింహా, శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్, పొన్నం ప్రభాకర్ వ్యవహరించనున్నారు.

# 2026-27 మున్సిపల్ బడ్జెట్ ప్రవేశం




**తూప్రాన్ మార్చ్ 23 సిరి న్యూస్**

తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రోజు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి 2026-27 ఆర్థిక సంవత్సర మున్సిపల్ బడ్జెట్ ప్రవేశం పెట్టడం జరిగినది సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బొంది రజని రాఘవేందర్ గౌడ్ వైస్ చైర్మన్ కొక్కొండ సమత కాశి రెడ్డి మున్సిపల్ పాలక వర్గ సభ్యులతో సమావేశం నిర్వహించి పలు అంశాల పైన చర్చించి అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లాలని సమావేశం నిర్వహించిమనీ తెలిపారు

# క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ రాణించాలి

**బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ***



**మేడ్చల్ మల్కాజ్గిరి (సిరి న్యూస్) మార్చి 23**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ బౌరంపేట్ కార్తికేయ గ్రౌండ్స్ లో వడ్డెర సంఘం వారి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత క్రీడా పోటీల్లో రాణించాలని, గెలుపు కంటే క్రీడా స్ఫూర్తి, జట్టు కృషి, క్రమశిక్షణలే ఎక్కువ విలువైనవని తెలిపారు తమ నైపుణ్యాలలో ప్రదర్శించడానికి శాశ్వత స్నేహబంధాలను పెంపొందించుకోవడానికి లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని జట్లుకు విజయం చేకూరాలని ఆకాంక్షిస్తూ టోర్నమెంటు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం మున్సిపల్ బీఆర్ఎస్ యువ నాయకులు,గద్దె గణేష్, కుమార్ యాదవ్, అరికేల సురేష్ ముదిరాజ్ మరియు బౌరంపేట బీఆర్ఎస్ యువ నాయకులు కుమ్మరి మల్లేష్, వి.తిరుపతి, రాజు, బాల్రాజ్, బాలు పాల్గొన్నారు

# రైతు ప్రభుత్వం అని మాటల్లో చెప్పడం కాదు చేతల్లో చూపాలి

- **ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై తెలంగాణ రైతు రక్షణ సమితి అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు ఆగ్రహం...**

**రామాయంపేట, మార్చి 23 (సిరి న్యూస్)**



రాష్ట్ర ప్రభుత్వం తాము రైతు సంక్షేమ ప్రభుత్వమని పదేపదే మాటల్లో చెబుతున్నప్పటికీ, ఆచరణలో మాత్రం రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తోందని తెలంగాణ రైతు రక్షణ సమితి అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల అసలు సమస్యలను అర్థం చేసుకుని, వాటికి శాశ్వత పరిష్కారాలు చూపడంలో ప్రభుత్వం విఫలమవుతోందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సంక్షోభంలో ఉన్నప్పటికీ, ప్రభుత్వ ఖజానాపై ఒక్క రూపాయి భారం పడకుండానే రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరిచే అనేక మార్గాలు ఉన్నాయని, వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం ఎందుకు వెనకడుగు వేస్తుందో అర్థం కావడం లేదని ఆయన ప్రశ్నించారు.రాష్ట్రంలోని సుమారు 70 లక్షల రైతు కుటుంబాల ఆర్థిక పరిస్థితి దిగజారడానికి ప్రధాన కారణం ప్రైవేట్ అప్పులపై చెల్లిస్తున్న అధిక వడ్డీలేనని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఉదాహరణకు, రూ. 2 లక్షల ప్రైవేట్ అప్పు ఉన్న రైతు నెలకు 2-3 శాతం వడ్డీతో ఏడాదికి రూ. 50,000 నుండి రూ. 70,000 వరకు కేవలం వడ్డీ రూపంలోనే చెల్లిస్తున్నారని, అదే మొత్తాన్ని బ్యాంకు రుణం ద్వారా పొందితే వడ్డీ భారం రూ. 20,000 లోపే ఉంటుందని వివరించారు. దీనివల్ల ప్రతి రైతు ఏడాదికి సుమారు రూ. 30,000 నుండి రూ. 50,000 వరకు ఆదా చేసుకోవచ్చని గణాంకాలతో సహా తెలిపారు.రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం, ఎటువంటి సెక్యూరిటీ లేకుండానే రైతు మరియు కౌలు రైతుల ఉమ్మడి బాధ్యత గ్రూపులకు బ్యాంకులు వ్యవసాయ రుణాలు ఇవ్వవచ్చని, కానీ మన రాష్ట్రంలో ఇలాంటి గ్రూపుల ఏర్పాటు జరగడం లేదని శ్రీహరి రావు గుర్తు చేశారు. ప్రభుత్వం నిజంగా రైతుల అభివృద్ధికి కట్టుబడి ఉంటే, వెంటనే వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ గ్రూపులను ఏర్పాటు చేసి వాటిని బ్యాంకులతో అనుసంధానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దీని ద్వారా రైతులకు అవసరమైన అన్ని రకాల రుణాలు సులభంగా అందడమే కాకుండా, ప్రైవేట్ అప్పుల నుండి శాశ్వత విముక్తి లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమం కోసం ఇలాంటి మరెన్నో సూచనలు అందించడానికి తెలంగాణ రైతు రక్షణ సమితి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని పాకాల శ్రీహరి రావు స్పష్టం చేశారు.

# ఆన్యాయాన్ని ఎదిరించడమే భగత్ సింగ్ కు ఇచ్చే ఘన నివాళి

- **సిపిఐమేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్**

**మేడ్చల్ మల్కాజ్గిరి ప్రతినిధి (సిరి న్యూస్) మార్చి 23**



భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవ్ ల 95 వ వర్ధంతి సందర్భంగా నేడు సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ భగత్ సింగ్ మార్గ్ లో ఉన్న భగత్ సింగ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈసందర్భంగా ఉమామహేష్ మా ట్లాడుతూ నేటి యువత కుల, మత రాజకీయాలను ప్రోత్సహించకుండా భగత్ సింగ్ ఆశించిన సమసమాజ నిర్మాణం కోసం యువత నడుం బిగించాలని, సమాజంలో జరుగుతున్నటువంటి అన్యాయాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ ఉంటే ప్రజల్లో చైతన్యం వచ్చి ప్రజల హక్కులను కాపాడబడతాయని అప్పుడే భగత్సింగ్,రాజ్ గురు సుఖ్ దేవ్ లు.కోరుకున్నటువంటి సమ సమాజం నిర్మాణం అవుతుందని అదే మనం ఆ వీరులకు ఇచ్చే ఘనమైన నివాళి . ఈ దేశం నుండి తెల్లదొరలు పోయి నల్ల దొరలు రావడమే లక్ష్యం కాకూడదని ఈ దేశంలో ఉన్నటువంటి సహజ సంపదలన్నీ ప్రజలకే చెందాలని ఎవరు కూడా దోపిడీకి గురి కావద్దని అందరూ సమానత్వంతో బతకాలని కోరుకొని భగత్ సింగ్ ఈ దేశం కు స్వాతంత్రం కోసం నూనుగు మీసాల వయసులోనే ఉరితాడును ముద్దాడిన గొప్ప విప్లవకారుడు అలాంటిది నేడు ఎటువంటి త్యాగాలు చేయకుండా బ్రిటిష్ వారి కోసం ప్రజలను ఉద్యోగాల్లోకి చేరాలని పిలుపులించినటువంటి, మత సంస్థలను స్థాపించినటువంటి సావర్కర్ లాంటి వారిని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవడం దురదృష్టకరమని . ఈ దేశ యువతలో స్ఫూర్తినిచ్చినటువంటి కొమరం భీమ్, ఛత్రపతి శివాజీ, అశ్వకుల్లా ఖాన్, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్ లాంటి వీరుల చరిత్రలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై మేధావులపై ఉపాధ్యాయులపై ఉందని అందుకు సిద్ధం కావాలని అన్నారు లేకపోతే ప్రజలు మూఢత్వంలో మునిగి ప్రశ్నించే తత్వాన్ని కోల్పోయి మరోసారి బానిసలుగా మారే ప్రమాదం ఉన్నదని కావున విప్లవ వీరుల చరిత్రను ప్రజలకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కే స్వామి అధ్యక్షత వహించగా సహాయ కార్యదర్శి హరినాథ్ రావు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్ ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు శాఖ కార్యదర్శిలు సహదేవరెడ్డి, నరసింహారెడ్డి, రవి యువజన సంఘం నాయకులు మజ్జి గౌరీ, మారెప్ప, సోమయ్య, సామెల్, ఆశప్ప ఇమామ్, బాబు పాల్గొనడం జరిగింది*.

# బకాయిల చెల్లింపులలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి

- **బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గౌడ్**

**మేడ్చల్ మల్కాజ్గిరి (సిరి న్యూస్) పత్రిక మార్చి 23**



తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు 2026-27 లో ఐదవ రోజు నిర్వహించిన ప్రశ్నోత్తరాలలో భాగంగా "రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు - పెండింగ్ బకాయిల చెల్లింపు" లపై బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల గొంతుకై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాష్ట్రంలోని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు తమకు అందాల్సిన బెనిఫిట్స్ - బకాయిల చెల్లింపు పై ధర్నాలు చేస్తా ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు 30 - 40 సంవత్సరాలు తమ జీవితాన్ని ధారపోసి రాష్ట్ర అభివృద్ధిలో, రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యులై ప్రభుత్వం వద్ద రూపాయి, రూపాయి కూడ పెట్టుకున్న డబ్బులను చెల్లించడంలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య విధానాలతో ఉద్యోగులలో ఒక అభద్రత భావం ఏర్పడింది. ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులను చిన్న చూపు చూస్తా ఉంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వెంటనే సిపిఎస్ విధానానికి బదులు ఓపీఎస్ విధానాన్ని తీసుకొస్తామని చెప్పి అధికారంలోకి వచ్చినాక ఎక్కడ దాని ప్రస్తావనే లేదు. గతంలోనే పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు పదివేల కోట్ల బకాయిలు ఉన్నట్లు ప్రభుత్వమే చెప్పింది, నెలకు 700 కోట్లు ఇస్తామన్న దానిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి. రిటైర్డ్ ఉద్యోగులు ప్రతిసారి కోర్టులను ఆశ్రయిస్తేనే, కోర్టు మార్గదర్శకత్వంలోనే బకాయిలను పొందే పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడింది. దాదాపు 30 మంది రిటైర్డ్ ఉద్యోగులు చనిపోయారు. ఇందులో భాగంగా ఉప ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఖమ్మం జిల్లాకు చెందిన మైసయ్య అనే పోలీసు ఉద్యోగి ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్లు రాక ఆరోగ్యం బాగా లేక చనిపోగా, జనగామ జిల్లాకు చెందిన శ్రీనివాస్ అనే ఉద్యోగి తమ గోడును మా నాయకులు హరీశ్ రావు దృష్టికి తీసుకురాగా హరీష్ రావు మాట్లాడిన తర్వాతనే 29 లక్షల రూపాయల బకాయిలను చెల్లించారు. ఇకనైనా ప్రభుత్వం పదవి విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు భరోసా ఇచ్చేలా "ప్రభుత్వ ఉద్యోగుల బెనిఫిట్స్ - బకాయిల చెల్లింపు" లపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు.

# గుమ్మడిదలలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం

- **మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్**
- **15వ వార్డు కౌన్సిలర్ ప్రమీల ఆధ్వర్యంలో**
- **సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన**

**గుమ్మడిదల, మార్చి 23 (సిరి న్యూస్):**



గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ తెలిపారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో సిఆర్ఆర్ 2023-24 నిధుల కింద సుమారు రూ.25 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి కౌన్సిలర్ పొన్నాల ప్రమీల ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలను ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. నిధుల వినియోగంలో పారదర్శకత పాటిస్తూ, నాణ్యమైన పనులను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. 15వ వార్డు కౌన్సిలర్ పొన్నాల ప్రమీల మాట్లాడుతూ వార్డులోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి కొనసాగిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దశరథ, వార్డు కౌన్సిలర్లు చూర్ణం చక్రపాణి, అభి శెట్టి రాజశేఖర్, గోకర్ నిర్మల, మేడిపల్లి మురళి, సంజీవరెడ్డి, మూడు చింతల నరేందర్ రెడ్డి, కత్తుల రమేష్, సద్ది జైపాల్ రెడ్డి, సురభి కుమార్ గౌడ్, నర్సంపల్లి రాజారెడ్డి, బ్యాగరి లక్ష్మీ, గద్దె విజయలక్ష్మి, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగ్ రావు, వెంకట్రాంరెడ్డి, యువ నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, తుపాకుల రాజు, హుస్సేన్, మంద భాస్కర్ రెడ్డి, చప్పటి మహేష్, ఎలుక ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శం భగత్ సింగ్

- **వర్ధంతి సందర్భంగా ఘన నివాళుల**
- **యువతకు స్ఫూర్తిదాయక సందేశాలు**

**గుమ్మడిదల, మార్చి 23 (సిరి న్యూస్ ):**



పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదలతో పాటు బొంతపల్లి లో అమరవీరుడు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి సోమవారం నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ అమరవీరుడు భగత్ సింగ్ త్యాగం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. భగత్ సింగ్ కేవలం స్వాతంత్ర్య సమరయోధుడే కాదు, ఆయన ఒక గొప్ప ఆలోచనాపరుడు. దేశం కోసం యువత ఎలా జీవించాలి, ఎలా పోరాడాలి అన్నది ఆయన చూపించారు. దేశభక్తి అంటే కేవలం మాటల్లో కాదు, మన చర్యల్లో కనిపించాలి అని తెలిపారు. ప్రస్తుతం యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని సూచించారు. భగత్ సింగ్ ఆశయాలు మనలో ప్రతి రోజూ ప్రతిబింబించాలని అన్నారు. సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేశభక్తి, త్యాగస్ఫూర్తి ప్రతి భారతీయుడికి మార్గదర్శకమని తెలిపారు. చిన్న వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను అర్పించిన మహానుభావుడని కొనియాడారు. భగత్ సింగ్ లాంటి వీరుల త్యాగాల వల్లే మనం ఈరోజు స్వేచ్ఛగా జీవిస్తున్నాం. ఆయన ఆలోచనలు, ధైర్యం, న్యాయం కోసం పోరాడే తత్వం నేటి యువతలో ఉండాలి. సమాజంలో అన్యాయం ఎక్కడ జరిగినా ఎదిరించే ధైర్యం యువతలో పెరగాలి అని పేర్కొన్నారు. దేశం కోసం త్యాగం చేసిన మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, యువత సామాజిక సేవలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సంధ్య, కౌన్సిలర్లు రాజశేఖర్, మురళి, రమేష్, ప్రమీల, నరేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, పూర్ణం చక్రపాణి, కుమార్ గౌడ్, సప్పటి పద్మ, విజయలక్ష్మి, నాయకులు మంద భాస్కర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, సద్ది విజయభాస్కర్ రెడ్డి, హుస్సేన్, యాదగిరి, శేఖర్ రెడ్డి, ఆంజనేయులు, యువకులు పాల్గొన్నారు.

# తెలంగాణ అసెంబ్లీని ముట్టడించిన కొంపల్లి బీజేపీ నాయకులు





**కొంపల్లి.మార్చ్-23(సిరి న్యూస్).**

అలవికాని హామీలు, బూటకపు మాటలతో ఈ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా సోమవారం నాడు బిజెపి తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కొంపల్లి నాయకులు పాల్గొన్నారు.కొంపల్లి స్థానిక అధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సాగర్ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి వెళ్లిన కొంపల్లి బీజేపీ నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అసెంబ్లీలోకి వెళ్లే క్రమంలో పోలీసులు అరెస్టు చేసి సైదాబాద్ ఏసిపి కార్యాలయానికి తరలించారు.ఈ సందర్భంగా సతీష్ సాగర్ మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అక్రమ అరెస్టులు బిజెపి నాయకులను ఏమీ చేయలేవని ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతూ ఉంటే ఈ ప్రభుత్వం మూసి ప్రక్షాళన, గాంధీ సరోవరం లాంటి పేర్లతో ప్రజాధనాన్ని వృధా చేయడమే కాకుండా ప్రజలను చాలా రకాలుగా పీడిస్తున్నారని మండిపడ్డారు.ఈ అసెంబ్లీ సమావేశాల సమయంలోనైనా ఈ ముట్టడి వలన కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరుస్తుందని భావిస్తున్నామని. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజా సమస్యల కొరకై పోరాడుతూనే ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి సరితరావు, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కో కన్వీనర్ శివాజీ రాజు, జిల్లా నాయకులు శంకర్ నాయక్, అశోక్,కొంపల్లి పట్టణ నాయకులు నరసింహ,దుర్గా,మహేందర్ సాగర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


# రసాయన శాస్త్రంలో ఎస్.ఆర్.జితేష్ కుమార్ కు పీహెచ్.డీ.

**పటాన్ చెరు, మార్చి 23, (సిరి న్యూస్):**



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి ఎస్.ఆర్.జితేష్ కుమార్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'హైఫనేటెడ్ విశ్లేషణాత్మక పద్ధతులు, క్యూబీడీ వినియోగించి కోలెసెవెలామ్ హెచ్సీఎల్, బిక్టెగ్రావిర్, ఎల్విటెగ్రావిర్, వోరికోనజోల్ లలో కొత్త మలినాల నిర్ధారణ, ధ్రువీకరణ' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.కోటేశ్వరరావు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ పరిశోధన వినూత్నమైన, తక్కువ ఖర్చుతో కూడిన, నియంత్రణల కు అనుగుణమైన విశ్లేషణాత్మక పద్ధతులను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించినట్టు వెల్లడించారు. ఈ అధ్యయనం, ఉత్పరివర్తన ప్రమాదాలకు సంబంధించిన కీలకమైన భద్రతాపరమైన ఆందోళనలను పరిష్క రిస్తూ, ముఖ్యమైన ఫార్మాస్యూటికల్ మందుల లోని నూతన, జన్యు విషపూరిత మలినాలను గుర్తించి, వాటి పరిమాణాన్ని నిర్ధారించడానికి ఎచ్ పీ ఎల్ సీ, ఎం ఎస్/ఎల్ సీ ఎం ఎస్, జీ సీ ఎం ఎస్ వంటి అధునాతన సాంకేతిక పద్ధతులతో పాటు, ప్రయోగాల రూపకల్పన (డీవోఈ), రూపకల్పన ద్వారా నాణ్యత (క్యూబీడీ) సూత్రాలను ఉపయోగిస్తుందని వివ రించారు. ఈ పరిశోధన, సంక్లిష్ట ఔషధ పదార్థాలలో మలినాల నిర్ధారణ కోసం పటిష్టమైన, ధ్రువీకరించిన పరిష్కారాలను అందిస్తూ, ఔషధ నాణ్యత, భద్రతకు గణనీయంగా దోహద పడు తుందన్నారు.డాక్టర్ జితేష్ కుమార్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా





- **మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్**
- **మేడ్చల్ మల్కాజ్గిరి**

**(సిరి న్యూస్)పత్రిక మార్చి 23**

కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ నివాసం ( షాపూర్ నగర్) లో వివిధ సమస్యలపై పలు కాలినీల నుండి వివిధ బస్తీలలో నెలకొన్నటువంటి మౌలిక సమస్యలు ( అంతర్గత రోడ్లు డ్రైనేజీ, మంచినీటి సరఫరా వంటి ) సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాలను అందజేశారు. తక్షణమే సమస్యలపై స్పందించిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ప్రభుత్వ అధికారులతో తక్షణమే మాట్లాడి త్వరితగతిన పరిష్కరించారు పెండింగ్లో ఉన్న సమస్యలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని కాలినివాసులకు బస్తి వాసులకు భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వివిధ బస్తల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సమాజంలో సమానత్వాన్ని పెంచేది విద్య





- **పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **విద్యా భారతి పాఠశాలలో తరగతి గదుల నిర్మాణానికి 20 లక్షల రూపాయల భారీ విరాళం**

**పటాన్ చెరు , మార్చి 23, (సిరి న్యూస్):**

విద్య అనేది మనిషి జీవితాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన సాధనమని, సమాజ అభివృద్ధికి, వ్యక్తిగత ఎదుగుదలలో విద్య కీలకపాత్ర పోషిస్తుందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జేపీ కాలనీలో గల విద్యా భారతి పాఠశాలలో 20 లక్షల రూపాయల సొంత నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులను సోమవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు జాతీయ విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తూ.. శారీరక, మానసిక, ఆధ్యాత్మిక అభివృద్ధిని పెంపొందించడంలో విద్యా భారతి సంస్థల కృషి అభినందనీయమన్నారు. ప్రస్తుత సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలంటే.. పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు సంపూర్ణ అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిలాషించారు. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యా విధానంలోనూ సంస్కరణలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పాఠశాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్ ను సంస్థ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యా భారతి సంస్థ దక్షిణ క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి, భారతీ విద్యా సమితి అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, కార్యదర్శి రవి, టప్ప కుమార్, సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ నిధులతో 180 మీటర్ల నిర్మాణం ప్రారంభం



**మునిపల్లి మార్చ్ 23 (సిరి న్యూస్)**

మునిపల్లి మండలంలోని పెద్దగోపులారం గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 7వ వార్డులో అండర్ డ్రైనేజ్ పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ బుడ్డ మల్లేశం. గ్రామ పంచాయతీ నిధులతో 180 మీటర్ల పొడవులో అండర్ డ్రైనేజ్ నిర్మాణం చేపట్టారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి. మల్లేశం వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ పాండు, గ్రామ పెద్దలు, ఆత్మ కమిటీ డైరెక్టర్ రామయ్య, యువ సంఘ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జాతీయ బీజేపీ నేతకు మునిపల్లి నాయకుల ఘన స్వాగతం



**మునిపల్లి, మార్చి 23 (సిరి న్యూస్):**

జాతీయ బీజేపీ నాయకుడు మురళీధర్ రావు శ్రీ కేతకీ సంగమేశ్వర ఆలయ దర్శనానికి ఝూరసంగం వెళ్తుండగా, మార్గమధ్యంలోని జాతీయ రహదారిపై కంకోల్ టోల్ ప్లాజా వద్ద మునిపల్లి మండల బీజేపీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా మునిపల్లి మండల అధ్యక్షుడు నాగిశెట్టి, ఉపాధ్యక్షుడు వీరన్న పాటిల్తో పాటు కంకోల్ బీజేపీ నాయకులు విజయ్ కుమార్, స్వామి, రాకేష్, వినోద్, దత్తు, నాగేష్లు మురళీధర్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు.


# వ్యాపారస్తులకు సదవకాశం

**తూప్రాన్ మార్చ్ 23 సిరి న్యూస్**




తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పట్టణ వ్యాపారస్తులకు మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి సోమవారం రోజు 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ట్రేడ్ లైసెన్సు లు రెన్యువల్ చేసుకొని పెనాల్టీల నుండి ఉపశమనం పొంది మున్సిపల్ అభివృద్ధికి సహకరించగలరని తెలిపారుమార్చి 31 లోపు లైసెన్స్ ఫీజు చెల్లించిన వారికి ఎలాంటి పెనాల్టీలు వర్తించవు లేనిచో ఏప్రిల్ నుండి జూన్ వరకు 25% పెనాల్టీజూలై నుండి సెప్టెంబర్ వరకు50% పెనాల్టీతో చెల్లించవలసి ఉంటుందిమున్సిపల్ కమీషనర్ పాతూరి గణేష్ రెడ్డి తెలిపారు

# దేవాలయంలో సమావేశం



**తూప్రాన్ మార్చ్ 23 సిరి న్యూస్**

తూప్రాన్ మున్సిపల్ పట్టణంలోని స్వయంభుగా వెలసిన శ్రీ సీతారాముల కళ్యాణం జాతర మహోత్సవం సందర్భంగా సోమవారం రోజు తూప్రాన్ స్వయంబు శ్రీ సీతా రాముల వారి దేవాలయంలో మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రాఘవేందర్ గౌడ్ వైస్ చైర్మన్ కొక్కొండ సమతా కాశిరెడ్డి ఆధ్వర్యంలో మీటింగ్ ఏర్పాటు చేశారు స్వామి వారి లగ్న పత్రిక పురోహితులు ఆత్రేయ శర్మ వ్రాసి గ్రామస్తులు పెద్దల ప్రజల సమక్షంలో చదివి వినిపించినారు ఈ ఉత్సవాలు 25/03/2026నుండి 04/04/2026వరకు 27/03/2026 శుక్రవారం రోజున శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ సమత కాశి రెడ్డి పురోహితులు ఆత్రేయ శర్మ, మనోహర్ శర్మ గ్రామ పెద్దలు పనిబాటల వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పెళ్లి కోసం ఆర్థిక సహాయం



**సిరిన్యూస్, జైనూర్:** సిర్పూర్(యు) మండలం సీతాగొంది గ్రామానికి చెందిన ఆదివాసి ఫోటో, వీడియోగ్రాఫర్ అసోసియేషన్ జిల్లా ఆద్యక్షుడు ఆత్రం మాధవ్ రావు కూతురు ప్రేమలత పెళ్ళికి సంఘం ఆధ్వర్యంలో పెళ్లికూతురికి రూ.12వేల ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ పెళ్లికి తమవంతుంగా కట్నం కానుకలు కాకుండా వివాహానికి భారం కాకుండా వారికి నగదు అందజేయడం జరిగింది అని తెలిపారు. ఉపాధ్యక్షుడు దాదారావు, బంటి, బాబు, భండు, విద్యాసాగర్, మారుతి, దీపక్, విజయ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# శోభయాత్రను జయప్రదం చేయండి




**సిరిన్యూస్, కాగజ్‌నగర్:** హనుమాన్ జయంతి సందర్భంగా కాగజ్‌నగర్ పట్టణంలో ఏప్రిల్ 2న నిర్వహించనున్న వీర హనుమాన్ శోభయాత్రను జయప్రదం చేయాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా సోమవారం శోభయాత్రకు సంబంధించిన వాల్పోస్టర్లను కమిటీ సభ్యులు, హనుమాన్ మాల దీక్షలో ఉన్న స్వాములు విడుదల చేశారు. అంజన్న ఆశీస్సులతో కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వినోద్, కృష్ణ, అజయ్, సాయికృష్ణ, అవినాష్, రవి పండిత్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం



**సిరిన్యూస్ నర్సాపూర్:**
సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని సాయికృష్ణ ఫంక్షన్ హాల్లో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయం అందజేస్తున్నామని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులతో చికిత్స పొందలేని పేదలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయుక్తంగా మారుతోందని పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్యం పొందేందుకు ఈ నిధులు బాసటగా నిలుస్తాయని అన్నారు. హత్నూర గ్రామానికి చెందిన చాకలి కృష్ణకు రూ.52,500, అనీస్ బేగంకు రూ.30వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హత్నూర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్రే కృష్ణ, మాజీ వార్డు సభ్యుడు ఆసిఫ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు అబ్దుల్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.


# ఆదివాసి గిరిజనుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

**• తెలంగాణ మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ జస్టిస్ షమీమ్ అఖ్తర్**



**సిరిన్యూస్, మంచిర్యాల:** ఆదివాసి గిరిజనుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సాధించడం జరుగుతుందని తెలంగాణ మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అఖ్తర్ అన్నారు. సోమవారం జిల్లాలోని జన్నారం మండల పరిధిలో ఆదివాసీ గిరిజనులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్య, వైద్య సేవలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు అంశాలను అధికారులతో కలిసి పరిశీలించారు. మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి కల్పిస్తున్న సదుపాయాలు, తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు కూడా ముఖ్యమే అని, విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని తెలిపారు. ప్రతిరోజు పాఠశాలలో క్రీడలు ఒక భాగంగా ఉండాలన్నారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యా బోధన తీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి అభ్యాసనా సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, శుద్ధమైన తాగునీటిని అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలలో పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని పేర్కొన్నారు. కవ్వాల్ వెదురు ఉత్పత్తులు, శిక్షణ కేంద్రాన్ని సందర్శించి శిక్షణ కేంద్రంలో తయారు చేసిన రకరకాల వెదురు ఉత్పత్తులను పరిశీలించారు. అడవిలో లభించే వనరులను వినియోగించుకుని వెదురు ఉత్పత్తుల ఉత్పాదకతను పెంపొందించి అభివృద్ధి చెందేలా ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. జన్నారం మండలంలోని ఆదివాసి గిరిజనులు అడవిలో దొరికే వెదురు, తునికాకు, ఇప్పపువ్వు తదితర వాటిపై ఆధారపడి జీవిస్తున్నారని, జీవనోపాధిని కల్పిస్తూ వారి సంక్షేమానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

జన్నారం పరిధిలో నెలకొన్న పలు సమస్యలపై ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు, జన్నారం ఆరోగ్య కేంద్రంలో తాగునీరు, వీల్ చైర్, ఇతర సౌకర్యాలపై టీపీసీసీ రాష్ట్ర ప్రతినిధి, జన్నారం మండలంలో కోతుల బెడదను తొలగించాలని, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరుతూ జన్నారం అభివృద్ధి కమిటీ ప్రతినిధులు వినతి పత్రాలు అందజేశారు. జన్నారం మండల కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, సబ్బండ కులాల ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరావు, మంచిర్యాల డీటీడీఓ రమాదేవి, ఏటీడీఓ సురేష్, ఇంచార్జి తహశీల్దార్ నేరెళ్ల రామ్మోహన్, గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీరాజం, ప్రిన్సిపల్ రామస్వామి, ఉపాధ్యాయులు కాంతారావు, ప్రభుత్వ వైద్యాధికారులు ఉమాశ్రీ, లక్షి , పోలీస్, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**• జిల్లా కలెక్టర్ అంకిత్**



**సిరిన్యూస్, భద్రాద్రి కొత్తగూడెం:** ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవో మధు, గృహ నిర్మాణ శాఖాధికారి రవీంద్రనాథ్‌లతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాలు, గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించారు. వినతులను శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కాగా ఇల్లందు మండలం తిలక్‌నగర్ గ్రామపంచాయతీకి చెందిన ఎట్టి కౌసల్య తన వారసత్వ వ్యవసాయ భూమికి పాస్‌బుక్ మంజూరు చేయాలని కోరగా, ఈ విషయంపై ధరణి ఆపరేటర్‌కు ఎండార్స్ చేశారు. దుమ్ముగూడెం మండలం బండారుగూడెం గ్రామానికి చెందిన కాటిబోయిన సూర్యకుమారి తన కుమార్తెకు సైనిక్ స్కూల్ ప్రవేశం కల్పించాలని కోరగా సంబంధిత డి-సెక్షన్‌కు పంపించారు. అలాగే ఇల్లందు మండలం రొంపేడు గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి (ఎం.ఏ, బి.ఎడ్) ఉద్యోగావకాశాల కోసం చేసిన వినతిని జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి పంపించారు. గుండాల మండలం కాచనపల్లి గ్రామానికి చెందిన రైతులు బోరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరగా ఐటీడీఏ పీవోకు ఎండార్స్ చేశారు. మణుగూరు మండలం కొత్త మల్లేపల్లి గ్రామానికి చెందిన మామిడి నాగేశ్వరరావు ల్యాండ్ లూజర్ సర్టిఫికెట్ సమస్యపై చేసిన వినతిని భద్రాచలం సబ్ కలెక్టర్‌కు పంపించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం



**సిరిన్యూస్, గుడిహత్నూర్:** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఆదిలాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ అన్నారు. సోమవారం గుడిహత్నూర్ మండలంలోని తోషం తండా, సోయం గూడ, లెండి గూడ, కమలాపూర్ తో పాటు పలు గ్రామాల్లో రహదారుల అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల కరుణాకర్, బోథ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యనారాయణ, తోషంతండా సర్పంచ్ జాదవ్ జితేందర్, సూర్యగూడ సర్పంచ్ రజియా బేగం రహీం, సోయం గూడా సర్పంచ్ బాపురావు, ఉర్వేత రోహిదాస్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పవర్ రాజు, కమలాపూర్ మాజీ సర్పంచ్ సంగ మల్లేష్, ఉప సర్పంచ్ రాజేశ్వర్, ఎంపీటీసీ వంశీ కృష్ణవేణి, మాజీ సర్పంచ్ దిగంబర్, ఉప సర్పంచ్ శివన్న, దేవానంద్ జీవన్, రమేష్, నాగోరావు, సోయం సుదర్శన్, రామదాసు, జాకా రెడ్డి, నాగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పశువులకు తప్పనిసరిగా టీకా వేయించాలి






**• జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**సిరిన్యూస్, మంచిర్యాల:** పాడి రైతులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేయించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో జిల్లా పశుసంవర్ధక, పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల సంచార వాహనాన్ని జిల్లా పశువైద్య శాఖ అధికారి యాకుబ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాడి రైతుల ఆర్థిక అభివృద్ధి, పశువుల సంక్షేమం దిశగా ప్రభుత్వం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 10 నుంచి ఏప్రిల్ 9వ తేదీ వరకు 8వ విడత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. పాడి పశువులు, మేకలు, గొర్రెలు, పౌల్ట్రీ ఫారాల్లో గాలికుంటు వ్యాధి నివారణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. జిల్లాలో పశు వైద్యాధికారులు అందుబాటులో ఉన్నారని, పాడి రైతులు తమ పశువులకు ఏమైనా సమస్యలు ఉంటే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచంలో అత్యంత ఖరీదైన మంచి నీళ్లు

ప్రతి మనిషికీ పీల్చుకునే గాలితో పాటు, నీరు కూడా అత్యంత ప్రామాణికమైనది. మనిషి దేహంలో సుమారు 60 నుంచి 70 శాతం నీరు ఉంటుంది. ఆహారం లేకుండా కొన్ని రోజులు బతకగలమేమో కానీ, నీరు అందకుంటే మాత్రం అంతే సంగతులు. అయితే నీటిని కూడా లీటర్ల చొప్పున అమ్మడం, కొనడం సాధరణమైపోయింది. మార్కెట్లో లీటర్ వాటర్ బాటిల్ ధర ఎంతుంటుంది. మహా అయితే.. ఒక లీటర్ వాటర్ బాటిల్ ధర రూ.20 ఉంటుంది. ఇంకా కాస్త పెద్ద కంపెనీ, ఖరీదైయినది తీసుకుంటే కూడా రూ.100 మించదు. కానీ, లీటర్ వాటర్ బాటిల్ ధర లక్షల్లో ఉందంటే నమ్మగలరా?.. ఇప్పుడు దాని గురించే తెలుసుకుందాం.



**ఇటీవల నగరంలో జరిగిన సినిమా వేడుకలో ప్రముఖ టాలీవుడ్ సినీ హీరో ఓ వాటర్ బాటిల్‌తో నీరు తాగడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ నీరు తాగితే వారు యవ్వనంగా , ఆరోగ్యంగా ఉంటారంట. ఆ బ్రాండ్ ఒక లీటర్ నీరు సుమారు రూ.500.**

పేరు పలకడానికే కష్టంగా ఉన్న ఈ వాటర్ బాటిల్ ధర ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఎందుకంటే ఈ బాటిల్ ఖరీదు దాదాపు రూ.50 లక్షలు. 'ఆక్వా డి క్రిస్టల్లో ట్రిబ్యూటో ఎ మోడిగ్లియాని' పేరుతో లభించే ఈ బాటిల్‌ను బంగారంతో చేయడంతోపాటు నీళ్లలోనూ లిక్విడ్ రూపంలో ఉన్న ఐదు గ్రాముల పసిడిని జోడించడమే ఈ వాటర్ ప్రత్యేకత. అంతకంటే ముందు...ఆ నీళ్లను ఐస్‌లాండ్, ఫిజీ, ఫ్రాన్స్‌ల్లోని హిమనీనదాల (గ్లేసియర్స్) నుంచి సేకరించి శుద్ధి చేస్తారు. కాలుష్యరహితమైన ఆ నీళ్లలో ఆల్కలీన్ శాతం, మినరల్స్ అధికంగా ఉండి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయట.

### బెవర్లీ హిల్స్ 90 హెచ్2ఓ

ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మంచి నీళ్ల బ్రాండ్‌గా పేరుంది బెవర్లీ హిల్స్ 90హెచ్2ఓకి. ఎందుకంటే ఖనిజాలు అధికంగా ఉండే ఈ నీళ్లను క్యాలిఫోర్నియాలోని పర్వతాల్లో సహజంగా ఏర్పడిన నీటి బుగ్గల నుంచి సేకరిస్తారు. కాలుష్యం, మలినాలు లేని ఈ నీళ్లలో ఎలక్ట్రొలైట్లు ఎక్కువగా ఉండటం వల్ల- తాగిన వెంటనే తక్షణ శక్తి లభిస్తుందట. ఇంకా మరెన్నో సుగుణాలున్న ఈ నీళ్లను నింపిన గాజు సీసా మూతలకు వజ్రాలను పొదుగుతారు. వాడిన వజ్రాలను బట్టి- పది లక్షల నుంచి ఎనభై లక్షలదాకా ఉంటుంది ఈ వాటర్ బాటిల్ ధర.

### కోన నిగరి

సముద్రపు నీళ్లు ఉప్పగా ఉంటాయని మనందరికీ తెలిసిందే. జపాన్‌కి చెందిన కోన నిగరి వాటర్ బ్రాండింగ్ సంస్థ అందించే మంచినీళ్లని మాత్రం సముద్రం అడుగున దాదాపు వెయ్యి అడుగుల లోతు నుంచి సేకరిస్తారు. హవాయి దీవుల్లోని గాలాపాగోస్ సమీపంలో సేకరించే ఈ నీళ్లు ఎంతో తియ్యగానూ, కాలుష్యరహితంగానూ ఉంటాయట. మెగ్నీషియం, కాల్షియం, జింక్ వంటి అనేక ఖనిజాలు సమృద్ధిగా ఉండే ఈ నీళ్లు రోగనిరోధకశక్తిని పెంచి.. పలు అనారోగ్య సమస్యల్ని దూరంగా ఉంచుతాయట. క్రీడాకారులు ఎక్కువగా ఉపయోగించే ఈ వాటర్‌ముప్పావులీటరు ధర దాదాపు రూ. 35 వేల రూపాయలు

### ఫిలికో జ్యువెలరీ వాటర్

మంచి నీళ్ల విషయంలో జపాన్ ప్రజలు ఎంతో జాగ్రత్తగా ఉంటారు. కలుషితమైన నీళ్ల వల్లే పలురకాల సమస్యలొస్తాయని ప్రత్యేక పద్ధతుల్లో శుద్ధి చేసిన నీటిని కొనుగోలు చేస్తుంటారు. అందులో భాగంగా అక్కడ ఎక్కువగా 'ఫిలికో జ్యువెలరీ' బ్రాండ్‌కి చెందిన నీళ్లని వాడుతుంటారు. ఆ నీళ్లు ముప్పావులీటరు సుమారు లక్షా ఇరవై వేలరూపాయలు. ఎందుకంటే బాటిల్ చూడ్డానికి వైవిధ్యంగా ఉండటంతోపాటు అందులో నింపే నీళ్లను అక్కడున్న మౌంట్ రోకో జలపాతం నుంచి సేకరిస్తారు. ఆక్సిజన్ స్థాయిలు అధికంగా ఉండే ఈ నీళ్ల వల్ల ఆరోగ్యానికి ఎన్నో రకాల ప్రయోజనాలున్నాయట. బంగారు ఆభరణాలను కూడా రూపొందించే ఈ సంస్థ- ఫిలికో వాటర్ బాటిళ్ల మూతల్ని కిరీటం మాదిరి ఎంతో ప్రత్యేకంగా తీర్చిదిద్దుతుంది.







# జీవితంలో స్త్రీని చూడని మనిషి గురించి విన్నారా..?

వర్షంలో తడవనివారు ఉంటారేమో కానీ, వనితను చూడని మనిషంటూ ఎవరైనా ఉంటారా ఈ భూమ్మీద.? సన్యాసం పుచ్చుకున్నవారు కూడా స్త్రీని చూసే ఉంటారు. బాల్యంలో ఉన్నప్పుడు తల్లినో, అక్కనో, నానమ్మనో, అమ్మమ్మనో, మేనత్తనో చూస్తారు. కానీ తన జీవితం మొత్తంలో స్త్రీని చూడని వ్యక్తి ఈ ప్రపంచంలో ఉన్నారు. ఆయన ఎవరో ఎంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**చరిత్రకారులు చెప్పినదాని ప్రకారం.. అతడి పేరు మిహైలో టొలటోస్. గ్రీస్‌కు చెందిన ఈ వ్యక్తి 1856లో జన్మించాడు. పుట్టిన నాలుగు గంటలకే తల్లి చనిపోయింది. ఆ పసికూనను పెంచుకోవడానికి ఎవరూ ముందుకు రాలేదు. జాలి, దయ అన్నది లేని బంధుగణం ఆ బాబును మౌంట్ అతోస్ అనే పర్వతంపైన ఉన్న ఆశ్రమం మెట్లపై వదిలేసి వెళ్లిపోయారు. ఇక్కడ సన్యాసులు మాత్రమే నివసిస్తారు. వారు తమ శాశ్వత నివాసాన్ని అక్కడ ఏర్పాటు చేసుకున్నారు. వారి ప్రాంతంలోకి కేవలం పురుషులకే ప్రవేశం. మహిళలు రాకూడదు. స్త్రీల రాకను 1060 సంవత్సరంలోనే నిషేధించారు. మైకెల్ అక్కడి సన్యాసుల మధ్యే చదువుకున్నాడు. ఆ పర్వతం కిందకి దిగి ఎప్పడు రాలేదు. కనుక అతనికి స్త్రీ రూపం తెలియలేదు. అలా 82 ఏళ్లు బతికాడు. 1983లో తన తుదిశ్వాస విడిచాడు**

చిత్రమేమిటంటే అథోస్ పర్వతాల దగ్గర ఆడ జంతువులు కూడా కనిపించవట..! పాలిచ్చే జంతువులు కానీ, గుడ్లు పెట్టే పక్షులు కానీ ఉండవట..! ఈ ఆశ్రమాన్ని సందర్శించడానికి పురుషులకు మాత్రమే అనుమతి ఉంటుంది. ఇప్పటికీ కూడా మౌంట్ అతోస్ మీదకి కేవలం పురుష టూరిస్టులే అడుగుపెట్టాలి. అంతేకాదు అక్కడ నివసించే సన్యాసులు గడ్డం గీసుకోకూడదు, తగువులాడుకోవడం, కొట్టుకోవడం చేయకూడదు. అన్నింటికన్నా ముఖ్యంగా సన్యాసులు నివసించే భవనం గోడలు దాటి ఉండే బయటి ప్రపంచం గురించి అస్సలు అడగకూడదు.





### రౌడీ జనార్థన్ మూవీ కోసం

# విజయ్ కసరత్తు




టాలీవుడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. వీటిలో ఒకటి రాహుల్ సంకీర్త్యన్‌తో చేస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా. విజయ్ మరోవైపు దిల్ రాజు నిర్మాణంలో రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ రూరల్ మాస్ డ్రామాకు కమిటవగా.. ఈ చిత్రానికి రౌడీ జనార్థన అనే టైటిల్ కూడా ఖరారు చేశారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో గ్రాండ్ స్కేల్‌లో ఉండబోయే యాక్షన్ సీక్వెన్స్‌ను విజయ్ టీం డిజైన్ చేస్తుందట. ముంబై స్లమ్స్ ఏరియాలో రాబోయే హై ఆక్టేన్ ఫైట్ సీక్వెన్స్ సినిమాకే హైలెట్‌గా నిలువబోతుందట. ఇంటెన్స్, రియలిస్టిక్ యాక్షన్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ఈ ఎపిసోడ్ ఉండనుందిని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే విజయ్ దేవరకొండ ట్రాన్స్‌ఫార్మేషన్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేస్తుంది. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో రియల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రంలో విజయ్ పాత్ర పేరు జనార్థన్ కాగా, ఆయన నాన్న పేరు కూడా జనార్థనేనని ఇన్‌సైడ్ టాక్. విజయ్ దేవరకొండకు 'రౌడీ' అనే ట్యాగ్ ఎప్పటి నుంచో ఉంది. ఇప్పుడు రౌడీ టైటిల్‌తో సినిమా వస్తుండడంతో ఫ్యాన్స్ అంతా ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఈ సినిమాతో విజయ్

# బైకర్ ట్రైలర్‌కు ప్రభాస్ ప్రశంసలు

టాలీవుడ్ ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రం బైకర్ ఇప్పటికే సినీ వర్గాల్లో సాలిడ్ బజ్ క్రియేట్ చేసింది. ఇండియాలోనే తొలి మోటోక్రాస్ రేసింగ్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా తన కాన్సెప్ట్‌తో ప్రత్యేక గుర్తింపును సంపాదించింది. తాజాగా విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలుస్తోంది.ఈ ట్రైలర్‌పై పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ స్పందించడం మరింత ఆసక్తిని రేకెత్తించింది. తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రభాస్ 'బైకర్ ట్రైలర్ వైబ్ అదిరిపోయింది' అంటూ ప్రశంసలు కురిపించాడు. ట్రైలర్ చాలా ఎంగేజింగ్‌గా ఉందని, సినిమా టీమ్‌కు తన శుభాకాంక్షలు తెలియజేశాడు. ముఖ్యంగా శర్వానంద్‌తో పాటు నిర్మాణ సంస్థకు కూడా విజయాన్ని కోరుకున్నాడు. ఈ ట్రైలర్ లో హై`ఆక్టేన్ రేసింగ్ సీన్స్, ఎమోషనల్ ఎలిమెంట్స్, ఫ్యామిలీ బ్యాక్‌డ్రాప్ అన్నీ బ్యాలెన్స్‌డ్ చూపించడం విశేషం. శర్వానంద్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపిస్తూ, రేసర్ పాత్రలో తన ట్రాన్స్‌ఫర్మేషన్‌తో ఆకట్టుకుంటున్నాడు. మరోవైపు సీనియర్ నటుడు రాజశేఖర్ పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుండటం సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా మాళవిక నాయర్ నటిస్తుండగా, భారీ తారాగణం ఈ ప్రాజెక్ట్‌లో భాగమైంది. దర్శకుడు అభిలాష్ రెడ్డి ఈ చిత్రాన్ని సె□టలిష్ రేసింగ్ డ్రామాగా రూపొందిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ మూవీ టెక్నికల్‌గా కూడా హై స్టాండర్డ్స్‌తో తెరకెక్కుతున్నట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. మోటోక్రాస్ రేసింగ్ వంటి కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ సినిమా తెలుగు ప్రేక్షకులకు ఒక ఫ్రెష్ ఎక్స్‌పీరియెన్స్ ఇవ్వనుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే ట్రైలర్ కు వస్తున్న స్పందనను బట్టి, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్ సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ 3న గ్రాండ్‌గా విడుదల కానున్న 'బైకర' మూవీ, శర్వానంద్ కెరీర్‌లో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.








# మే1న రిలీజ్ కానున్న గాయపడ్డ సింహం

టాలీవుడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం 'గాయపడ్డ సింహం మూవీ కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ఫరియా అబ్దుల్లా, మానసా చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు. డైరెక్టర్ పవన్ సాధినేని సమర్పకుడిగా వ్యవహరిస్తున్నాడు. రీసెంట్‌గా ఈ సినిమాకు సంబంధించి టీజర్, ట్రైలర్ కలయికతో 'ట్రైజర'ను తాజాగా విడుదల చేయగా.. మంచి స్పందన వస్తోంది. టైజర్ సైటైరికల్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో యాక్షన్ ఎలిమెంట్స్‌తో కలయికతో ఫన్‌గా సాగుతూ మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. అమెరికా వెళ్లాలని కలలు కనే ఓ యువకుడి జీవితంలో చోటుచేసు కునే సంఘటనల చుట్టూ సినిమా తిరుగుతుందని టైజర్‌తో హింట్ ఇచ్చాడు. ఆ యువకుడు వీసా రిజెక్ట్ కావడంతో అతడు ఎదుర్కొనే నిరాశ, ఫ్రస్ట్రేషన్, ఆ తర్వాత తీసుకునే నిర్ణయాలు కథకు ప్రధానాంశాలుగా ఉంటాయని ట్రిజర్ హింట్ ఇచ్చేస్తుంది. మధ్య మధ్యలో వచ్చే యాక్షన్ ఎపిసోడ్‌లు, కేజీఎఫ్ స్ఫూఫ్ సన్నివేశాలు, అమెరికా వెళ్లకపోయినా హీరో ఇచ్చే బిల్డప్ డైలాగులు వినోదాన్ని పంచుతున్నాయి. ప్రత్యేకంగా ట్రైజర్‌లో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సూచించే విధంగా చూపించిన సన్నివేశాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. అమెరికా వీసా నిబంధనల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న యువత ఆవేదనను ప్రతిబింబించే ప్రయత్నం చేసినట్లు అనిపిస్తోంది. మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విడుద తేదీపై మేకర్స్ క్లారిటీ ఇచ్చేశారు. ఈ మూవీ మే 1న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. రాంచరణ్ నటిస్తోన్న పెద్ది రిలీజైన మరుసటి రోజే అన్నమాట. దిల్ రాజు ఈ చిత్రాన్ని తెలుగు రాష్టాల్లో పంపిణీ చేస్తున్నారు. ఈ మూవీలో విష్ణు ఓయ్, హర్షవర్ధన్, శుభలేఖ సుధాకర్ ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సప్తస్వ మీడియా వర్క్స్, ఖక్షు స్టోరీస్, జీస్టూడియోస్ బ్యానర్లపై కళ్యాణ్ చక్రవర్తి మంథిన, భాను కిరణ ప్రతాప, విజయ్

# రీ ఎంట్రీ ఇస్తున్న నటి రోజా

- **12 ఏళ్ల తరవాత తమిళ మూవీతో స్టార్ట్**




తమిళ సినీ పరిశ్రమలో సీనియర్ నటీమణుల రీఎంట్రీ ట్రెండ్ కొనసాగుతోంది. ఇటీవల శోభన తిరిగి కోలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఇప్పుడు మరో ఫైర్‌బ్రారడ్ నటి, రాజకీయ నాయకురాలు ఆర్కే రోజా కూడా మళ్లీ తమిళ సినిమాల్లో బిజీ అవుతున్నారు. గత కొంతకాలంగా రాజకీయాల్లో చురుకుగా ఉన్న రోజా, ప్రస్తుతం సినిమాలపై మళ్లీ ఫోకస్ పెట్టారు. 12 ఏళ్ల విరామం తర్వాత ఆమె తమిళ ఇండస్ట్రీలోకి రీఎంట్రీ ఇస్తుండటం విశేషం. ఇప్పటికే ఆమె నటించిన లెనిన్ పాండ్యన్ షూటింగ్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది.ఇదే సమయంలో రోజా నటిస్తున్న మరో చిత్రం అన్బే దయానా కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. పారి ఎలవళగన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో రమ్య రంగనాథన్ హీరోయిన్‌గా కనిపించ నున్నారు. చెన్నైలోని పెరంబూర్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ రొమాంటిక్ లవ్ స్టోరీలో రోజా కీలక పాత్రలో, ముఖ్యంగా హీరో తల్లి పాత్రలో కనిపించబోతున్నారు. ఇటీవల ఈ సినిమా నుంచి విడుదలైన 'పెరంబూర్ గానా' సాంగ్ మంచి స్పందన అందుకుంటోంది. ముఖ్యంగా ఈ పాటలో రోజా చేసిన మాస్ స్టెప్పులు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. చాలా గ్యాప్ తర్వాత కూడా తన ఎనర్జీ తగ్గలేదని మరోసారి నిరూపించారు. ఈ పాట వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.మిలియన్ డాలర్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తవగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ప్రమోషన్స్‌లో భాగంగా లిరికల్ వీడియోలు విడుదల చేస్తూ సినిమాపై అంచనాలు పెంచుతున్నారు. ఇటీవల సీనియర్ నటి రాధిక నటించిన 'తాయి కిళవి' భారీ విజయాన్ని సాధించడంతో, ఇప్పుడు రోజా రీఎంట్రీ మూవీపై కూడా కోలీవుడ్‌లో మంచి బజ్ నెలకొంది. సుదీర్ఘ విరామం తర్వాత రోజా మళ్లీ తెరపై కనిపించబోతుండటంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఈ ఇద్దరూ సై అంటే... ప్రత్యేకమే?

అగ్ర కథానాయకులు అల్లు అర్జున్, రామ్‌చరణ్ సినిమాల విషయంలో కొన్ని ఆసక్తికరమైన సంగతులు వినిపిస్తున్నాయి. ఆ సంగతులు కూడా అనుష్కశర్మ, మృణాల్ ఠాకూర్‌లతో ముడిపడి ఉండటం విశేషం. ప్రచారంలో ఉన్నదే నిజమైతే మాత్రం వాళ్లు తీసుకున్న నిర్ణయాలు ఎంతో ప్రత్యేకం కానున్నాయి. మరి ఆ కథానాయికల నిర్ణయమేమిటన్నది త్వరలోనే వెలుగులోకి రానుంది. అల్లు అర్జున్ కథానాయకుడిగా.. అట్లీ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇందులో కథానాయికలుగా ఇప్పటికే దీపికా పదుకొణె, మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్ ఎంపికైనట్టు ప్రచారం సాగుతోంది. తాజాగా ఆ జాబితాలో అనుష్కశర్మ పేరు కూడా చేరింది. ఆమె ప్రధాన కథానాయికగా నటించి చాలా రోజులైంది. అట్లీ సినిమాలో ఓ కీలకమైన పాత్ర కావడంతో చిత్రబృందం అనుష్కని సంప్రదించినట్టు తెలుస్తోంది. ఆమె ఒప్పకున్నారంటే మాత్రం అనుష్కశర్మ నటించే తొలి తెలుగు సినిమా ఇదే అవుతుంది. ఆమె రీ ఎంట్రీ ఇచ్చిన సినిమా ఇదే అవుతుంది.

ఇక మృణాల్ ఠాకూర్ విషయానికొస్తే... ఆమెను రామ్‌చరణ్ సినిమా 'పెద్ది'లో ప్రత్యేకగీతం కోసం చిత్రబృందం సంప్రదించిందని సమాచారం. మృణాల్‌కు తెలుగు సినిమాలు కొత్త కాదు కానీ, ఆమె ప్రత్యేకగీతంలో మాత్రం ఇప్పటివరకూ చేయలేదు. ఈసారి ఒప్పకున్నారంటే మాత్రం నిజంగానే అది ప్రత్యేకం కానుంది. 'పెద్ది' టాకీ భాగం చిత్రీకరణ తుదిదశకు చేరుకొంటోంది. అంతా పూర్తయ్యాక చిత్రబృందం ప్రత్యేకగీతం చిత్రీకరణపై దృష్టిపెట్టనుంది. ఈ నెలలోనే అందులో నటించే కథానాయికలు ఎవరనే విషయంపై స్పష్టత రానుంది. ఈ ప్రత్యేకగీతంలో ఇద్దరు కథానాయికలు నటించనున్నట్టు సమాచారం.





Published by Badhe Jayasree on behalf of Siri Media. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : 9697889922. E-Mail : siridailynews@gmail.com.